

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



విలేకరులు కావలెను
శ్రీచక్ర



ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509



సంపుటి 10 | సంచిక 215 | కర్నూలు | బుధవారం సెప్టెంబర్ 03 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# అందుబాటులోకి మేడిన్ ఇన్ ఇండియా చిప్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2, భారతదేశం సెమీకండర్టర్ల రంగంలో వేగంగా కదులుతోంది. ప్రధానమంత్రి మోదీ మంగళవారం ఢిల్లీలో సెమికాన్ ఇండియా 2025ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం భారతదేశంలో తయారు చేసిన తొలి చిప్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి అందజేశారు. భారత్‌లో తయారైన అతి చిన్న చిప్ ప్రపంచంలో అతిపెద్ద మార్పును తీసుకువచ్చే రోజు ఎంతో దూరంలో లేదని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. సెమీకండక్టర్ రంగంలోకి ఆలస్యంగా ప్రవేశించినప్పటికీ, ప్రస్తుతం భారతదేశ పురోగతిని ఎవరూ అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం జరిగిన 'ఇండియా సెమీకాన్ 2025' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "భారత్‌లో తయారైన చిన్న చిప్ ప్రపంచ గతిని మార్చేస్తుంది. మనం ఈ రంగంలోకి ఆలస్యంగా వచ్చినా, ఇప్పుడు మమ్మల్ని ఎవరూ ఆపలేరు" అని అన్నారు. 20వ శతాబ్దపు ఆర్థిక వ్యవస్థను పెట్రోలియం నడిపిస్తే, 21వ శతాబ్దపు భవిష్యత్తును సెమీకండక్టర్లే నిర్దేశిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. "ఒకప్పుడు చమురు బావుల నుంచి ఎంత పెట్రోల్ తీశారన్న దానిపై ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉండేది. కానీ నేడు, ప్రపంచ అసలైన శక్తి ఒక చిన్న చిప్‌లో ఇమిడి ఉంది. పరిమాణంలో ఇది చిన్నదే అయినా, ప్రపంచ ప్రగతిని వేగవంతం చేసే సత్తా దీనికుంది" అని మోదీ అన్నారు. మంత్రి వైష్ణవ్ విక్రమ్ 32-బిట్ ప్రాసెసర్, నాలుగు ఆమోదించిన ప్రాజెక్టుల టెస్ట్ చిప్‌లను కూడా ప్రధాని మోదీకి అందించారు. కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం భారతదేశంలో తయారు చేసిన తొలి చిప్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి అందజేశారు. మంత్రి వైష్ణవ్ విక్రమ్ 32-బిట్ ప్రాసెసర్, నాలుగు ఆమోదించిన ప్రాజెక్టుల టెస్ట్ చిప్‌లను కూడా ప్రధాని మోదీకి అందించారు. నేటి సాంకేతికతకు సెమీకండక్టర్లు చాలా ముఖ్యమైనవి. ఆరోగ్య సంరక్షణ, రవాణా, కమ్యూనికేషన్, రక్షణ, అంతరిక్షం వంటి ముఖ్యమైన వ్యవస్థలలో ఇది ఉపయోగించడం జరుగుతుంది. చైనా-అమెరికా మధ్య నిజమైన యుద్ధం చిప్ పర్యావరణ వ్యవస్థకు సంబంధించినదే. ప్రపంచం మొత్తం డిజిటల్, ఆటోమేషన్ వైపు కదులుతున్నందున, ఆర్థిక భద్రత, వ్యూహాత్మక స్వాతంత్ర్యం కోసం సెమీకండక్టర్లు అవసరం అయ్యాయి. ప్రపంచంలోని ప్రతి దేశం దానిలో స్వావలంబన పొందాలని కోరుకోవడానికి ఇదే కారణం. భారతదేశం కూడా ఈ దిశలో వేగంగా కదులుతోంది. ప్రధానమంత్రి మోదీ మంగళవారంఢిల్లీలో సెమికాన్ ఇండియా 2025ను ప్రారంభించారు. 2021 నుండి దేశంలో 10 సెమీకండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. దీనిపై 18 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రితం, ప్రధానమంత్రి దార్శనిక ఆలోచనతో కొత్త ప్రారంభం కోసం మేము మొదటిసారి కలిశామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. మేము ఇండియా సెమీకండక్టర్ మిషన్‌ను ప్రారంభించాము. కేవలం 3.5 సంవత్సరాలలో, ప్రపంచం భారతదేశం వైపు నమ్మకంగా చూస్తోంది. నేడు, దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల తయారీ వేగంగా జరుగుతోంది. ఇప్పుడే మొదటి "మేడ్-ఇన్-ఇండియా" చిప్‌ను ప్రధాని మోదీకి అందించామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా వెల్లడించారు. డీపీ సక్సెస్ ఫార్ములా వివరణస్తుతం ప్రపంచం మొత్తం భారతదేశాన్ని విశ్వసిస్తోందని, సెమీకండక్టర్ పరిశ్రమ భవిష్యత్తును నిర్మించడానికి దేశంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సెమీకండక్టర్ రంగంలో ప్రభుత్వం త్వరలో తదుపరి తరం సంస్కరణలను ప్రారంభించనుందని ఆయన అన్నారు. మంగళవారంన న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న 'సెమికాన్ ఇండియా 2025'ను ప్రారంభించిన ప్రధానమంత్రి మోదీ, ప్రపంచ చిప్ మార్కెట్‌లో భారతదేశం పెరుగుతున్న పాత్రను వివరించారు. ట్రిలియన్ డాలర్ల సెమీకండక్టర్ రంగంలో దేశం కీలక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. 2021 నుండి ఆమోదించబడిన 10 సెమీకండక్టర్ ప్రాజెక్టులలో 18 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టబడుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచం భారతదేశాన్ని విశ్వసిస్తుందని, భారతదేశంతో సెమీకండక్టర్ల భవిష్యత్తును నిర్మించడానికి ప్రపంచం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. గత శతాబ్దం చమురు ద్వారా రూపుదిద్దుకుంది. కానీ భవిష్యత్తు చిప్స్ ద్వారా రూపుదిద్దుకుంటుందని ఆయన అన్నారు. ప్రపంచ సెమీకండక్టర్ మార్కెట్ ఇప్పటికే 600 బిలియన్ డాలర్లకు చేరుకుందని, త్వరలో 1 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటుతుందన్నారు.

# బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం..

## ఇవాళ, రేపు ఏపీలో అతి భారీ వర్షాలు!

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 24 గంటల్లో అదే ప్రాంతంలో మరింత బలపడే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తదుపరి 24 గంటల్లో పశ్చిమ వాయవ్య దిశగా, ఒడిశా మీదుగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. దీని ప్రభావంతో శ్రీకాకుళం నుంచి ఏలూరు వరకు అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఏపీలో ఇవాళ, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. పార్వతీపురం, మన్యం, శ్రీకాకుళం, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో



భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రేపు (బుధవారం) అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో శుక్రవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# రాజమండ్రి జైల్లో మిథున్ రెడ్డితో పేర్ని నాని ములాఖత్

రాజమండ్రి, సెప్టెంబరు 2 : రాజమండ్రి సెంట్రల్ జైల్లో వైసీపీ రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డితో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత పేర్ని నాని ఇవాళ(మంగళవారం) ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై ఇద్దరు నేతలు మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది. అనంతరం మీడియాతో పేర్నినాని మాట్లాడారు. ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమ కేసులో ఇరికించి అరెస్టు చేశారని.. ఇవాళ ఆయనను పరామర్శించానని చెప్పుకొచ్చారు. మిథున్ రెడ్డిని కూటమి ప్రభుత్వం అరెస్టు చేసి 40 రోజులు అయ్యిందని, ఒక్క రోజు కూడా కస్టడీకి ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు పేర్ని నాని. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని మానసింగా కుంగదీసేందుకే మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారని పేర్ని నాని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ లిక్కర్ స్కాంలో సహా ముద్దాయిలు చెప్పిన ప్రకారం మిథన్ రెడ్డిని అరెస్ట్ చేశారని మండిపడ్డారు. జైల్లో ఉంచినా మిథున్ రెడ్డి కుంగిపోయేది లేదని స్పష్టం చేశారు. మిథున్ రెడ్డి బయటకు వచ్చాక రాజకీయంగా కూటమి ప్రభుత్వానికి చుక్కలు చూపిస్తారని హెచ్చరించారు. చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న పాపాలపై తిరుగుబాటు చేస్తారని పేర్ని నాని వార్నింగ్ ఇచ్చారు.



# నగరంలో చేపడుతున్న సుందరీకరణ, రోడ్ల నిర్మాణ పనులను సెప్టెంబర్ 30 వ తేదీ నాటికి పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, . సెప్టెంబర్ 02:- నగరంలో చేపడుతున్న సుందరీకరణ, రోడ్ల నిర్మాణ పనులను సెప్టెంబర్ 30 వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారుమంగళవారం నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాల, విజ్ఞాన మందిర్, బంగారు పేట, మున్సిపల్ కార్యాలయం, సుంకేసుల రోడ్, తదితర ప్రాంతాల్లో కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ, రోడ్డు నిర్మాణం, సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి క్యాంప్ నుండి విజ్ఞాన మందిర్ వరకు, విజ్ఞాన మందిర్ నుండి బి క్యాంప్ ఆటో స్టాండ్ వరకు జరుగుతున్న రోడ్ విస్తరణ పనులు, బంగారు పేట జంక్షన్ నుండి ఆర్ ఎస్ రోడ్ వరకు చేపడుతున్న కొత్త డివైడర్ నిర్మాణం, సుందరీకంణ పనులు, మదర్ థెరిసా సర్కిల్ నుండి ఘంటసాల సర్కిల్ వరకు జరుగుతున్న



కొత్త డివైడర్ నిర్మాణం, సుందరీకరణ పనులు, సెయింట్ జోసెఫ్ కాలేజ్ నుంచి హిందూ స్మశాన వాటిక వరకు జరుగుతున్న రోడ్ విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ పనులకు సంబంధించి నిధులు మంజూరు చేసి ఇప్పటికి 6 నెలలు పూర్తి అయిందని, ఇప్పటికీ కూడా పనులు పూర్తి చేయకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. ఈ పనులను సెప్టెంబర్ 30 వ తేది నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు... పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు నాణ్యతగా కూడా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..2025- 26 సంవత్సరానికి సంబంధించి నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ కింద నిధులు విడుదల కానున్నాయని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారుఅనంతరం మునగాలపాడు సర్కిల్ వద్ద , సంతోష్ నగర్ సర్వీస్ రోడ్ల మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు.. ... అనంతరం వినాయక ఘాట్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు..వినాయక నిమజనం కార్యక్రమానికి సంబంధించి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు పకడ్బందీగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.. కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, మున్సిపల్ కార్యాలయం ఎస్ఈ శేష సాయి, మున్సిపల్ ఇంజనీర్ లు, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ఎంబిబిఎస్ సీట్లు సాధించిన జిల్లా విద్యార్థులకు నగదు పురస్కారాన్ని మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**చిన్నటేకూర్ అంబేద్కర్ అకాడమి మరో విజయపథం – నంద్యాల విద్యార్థులకు ఎంబిబిఎస్ సీట్లు**
**నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గారి నుండి రూ.1 లక్ష సహాయం**
**డా. బి.ఆర్. అంబేద్కర్ ఐఐటీ మెడికల్ అకాడమీ... చిన్నటేకూర్ ప్రొఫెషనల్ కోర్సుల ప్రవేశాల్లో విజయవంతమైన ప్రస్థానం కొనసాగిస్తోంది**

నంద్యాల, సెప్టెంబర్ 2: నంద్యాల విద్యార్థులకు ఎంబిబిఎస్ సీట్లు పొంది చిన్నటేకూర్ అంబేద్కర్ అకాడమి మరో విజయపథం అందుకుంది. డా. బి.ఆర్. అంబేద్కర్ ఐఐటీ మెడికల్ అకాడమీ... చిన్నటేకూర్ ప్రొఫెషనల్ కోర్సుల ప్రవేశాల్లో తన విజయవంతమైన ప్రస్థానం కొనసాగిస్తోంది. ఈ సంవత్సరం నంద్యాల జిల్లా నుండి అకాడమీ విద్యార్థులు మెడికల్ ప్రవేశాల్లో ఎంపికైన వారు: 1. వి. ప్రణయ బాబు జీఎంసీ, అనంతపురం2. ఎన్. నితీష్ నాయక్ ఎస్ వీఎంసీ, తిరుపతిఈ విజయవం తమైన విద్యార్థులు అకాడమీ సిబ్బందితో కలిసి నంద్యాల కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల కృషిని, సాధించిన విజయాన్ని అభినందించారు. అకాడమీ ప్రతి సంవత్సరం సాధిస్తున్న ఐఐటీ, ఎన్ఐటి , ఎంబిబిఎస్ ఫలితాలను ప్రశంసించారు. గ్రామీణ విద్యార్థులు మరింత ఎత్తుకు చేరేందుకు ఈ



విజయాలు ప్రేరణనిస్తాయని తెలిపారు. జిల్లాలో నాణ్యమైన విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. అదే సమయంలో, కలెక్టర్ ప్రతి ఎంపికైన విద్యార్థికి పుస్తకాల కొనుగోలు కోసం రూ.1,00,000/- ఆర్థిక సహాయం మంజూరు చేశారు. ఈ సంవత్సరం అకాడమీ మొత్తం 8 ఎంబిబిఎస్ సీట్లు, 6 ఐఐటీ సీట్లు, 19 ఎన్ఐటి సీట్లు సాధించడం సిబ్బంది కృషి, పరిపాలన మార్గదర్శకత్వం మరియు విద్యార్థుల కఠోర శ్రమకు నిదర్శనమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి హాజరైన వారు: డా. ఐ. శ్రీదేవి జిల్లా కోఆర్డినేటర్, ఏపీఎస్ వారియర్స్ శ్రీ వేణుగోపాల్ ప్రిన్సిపాల్, చిన్నటేకూర్ అకాడమిశ్రీ బి. ఉమామహేశ్వరప్ప అకాడమిక్ ఇన్‌చార్జిశ్రీ జి. చంద్రశేఖర్ మాజీ చైర్మన్, ఎస్ డబ్ల్యు ఆర్ ఈ ఎఫ్ - ఏపీశ్రీమతి ఎస్. శోభారాణి శ్రీమతి వి.ఏ. ప్రత్యూష లెక్చరర్లు

# సంపాదకీయం

## అమెరికా ఆవల ప్రపంచం

గత ఏడాది కజాన్‌లో జరిగిన సమావేశంతో పోలిస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య తియాంజిన్‌లో జరిగిన తాజా మీటింగ్ స్నేహపూరిత వాతావరణంలో జరిగింది. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సమావేశం సందర్భంగా జరిగిన ఈ సమావేశాన్ని చరిత్రాత్మకమని చెప్పలేకపోయినప్పటికీ, దీనికి వేరే ప్రాముఖ్యత ఉంది. అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు, సుంకాల యుద్ధాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ఇద్దరు నాయకులు సమావేశమయ్యారు. సంబంధాలను సమతుల్యం చేసుకోవడానికి జాగ్రత్తగా చేసిన ప్రయత్నంగా ఈ సమావేశాన్ని చాలామంది చూస్తున్నారు. ఉమ్మడి ప్రకటనలో, భారత్, చైనాలు అభివృద్ధిలో భాగస్వాములని, ప్రత్యర్థులు కాదని పేర్కొన్నారు. విభేదాలు వివాదాలుగా మారకూడదని కూడా కోరుకున్నారు. 2020లో గల్వాన్ ఘర్షణల నుంచి కొనసాగుతున్న ఉద్రిక్తత నేపథ్యంలో ఇప్పుడు నమ్మకం కలిగించే ప్రయత్నం జరిగింది. ఇద్దరు నాయకులు వాణిజ్యం, సరిహద్దు గురించి మాత్రమే కాకుండా బహుళ ధ్రువ ఆసియా, బహుళ ధ్రువ ప్రపంచం విస్తృత దృక్పథంపై కూడా దృష్టిపెట్టారు. ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా భారతదేశం పరిమిత ఆప్షన్ల మధ్య పరిష్కారం కోసం తహతహలాడుతోంది. రష్యా నుంచి తక్కువ ధరలకు చమురు కొంటున్నందుకు శిక్షగా భారత్‌పై అదనపు సుంకాలను అమెరికా సమర్థించుకుంటోంది. నిజానికి, ఈ చర్యలు భారతదేశాన్ని అమెరికా ఉనికి లేని యురేషియా వేదికల వైపుకు తీసుకెళ్తున్నాయి. ఆర్థిక రంగంలో చూసుకుంటే లోటును తగ్గించడం, వాణిజ్యాన్ని పెంచడంపై చర్చలు మరింత ఆశావహంగా కనిపిస్తున్నాయి. వీటిపై నిర్దిష్టమైన చర్చలు జరగలేదుగానీ చైనాతో వ్యాపారం చేయడానికి భారత్ సిద్ధంగా ఉందనే రాజకీయ సందేశం కచ్చితంగా ఉంది. వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని ప్రస్తావిస్తూ, మూడో దేశ అభిప్రాయం అన్న భావనను తిరస్కరిస్తూ చైనాతో సంబంధాలను అమెరికా ఒత్తిడికి లోబడి నిర్ణయించబోమన్న సందేశాన్ని యూఎస్‌కు భారత్ ఇచ్చింది. తియాంజిన్‌లో ప్రధాని మోదీ, జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్ ఒకే వేదికపై కలిసి కనిపించినప్పుడు, ఈ ఫోటో కేవలం ఎస్‌సీఓ హాల్‌కు మాత్రమే పరిమితమయిందిగా భావించలేం. ఇది భారతదేశానికి చాలా ముఖ్యమైన సమయం. కొన్ని రోజుల కిందటే, ట్రంప్ భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలను విధించారు. మరో వైపు యూఎస్ ఫెడరల్ అప్పీల్ కోర్టు ఈ సుంకాలు చెల్లవని, చట్టవిరుద్ధమని తెలిపింది. అయినప్పటికీ కేసు సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతున్నందున అవి అమలులో ఉంటాయి. ఈ సందర్భంలో, అమెరికా ఆంక్షలు, ఒత్తిడికి లక్ష్యంగా మారిన జిన్‌పింగ్, పుతిన్‌తో కలిసి ఒకే వేదికపై మోదీ కనిపించడానికి ప్రాముఖ్యత ఉంది. ట్రంప్ సుంకాలు చాలా అసహజమైనవని, మోదీ–జిన్‌పింగ్–పుతిన్ తియాంజిన్‌లో ఒకే వేదికపైకి రావడం అమెరికాకు సమాధానం అని, ముగ్గురూ కలిసి అమెరికా విధానాల వల్ల ఏర్పడిన ఒత్తిడిని బలంగా ఎదుర్కోనే అవకాశం ఉంటుంది. ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని మోదీ చైనా వెళ్లారు. ఇది ఒక ప్రాంతీయ సమావేశంలో పాల్గొనే కార్యక్రమం మాత్రమే కాదు. జిన్‌పింగ్‌తో జరిగిన ద్వైపాక్షిక సమావేశం సంబంధాలను సమతుల్యం చేసుకోవడానికి ఒక అవకాశాన్ని కల్పించింది. అదే సమయంలో, భారత్‌కు అమెరికా ఆవల భాగస్వాములు, ఇతర మార్గాలు ఉన్నాయని చూపించడానికి ఒక వేదికను ఎస్‌సీఓ సమావేశం అందించింది. ఎస్‌సీఓను నియంతృత్వ దేశాల గ్రూప్‌గా అమెరికా చూస్తుంటుంది. కానీ భారత్, ఇతర సభ్య దేశాలు దీనితో ఏకీభవించవు. భారత్‌కు, దాని ప్రాముఖ్యత మరోలా ఉంది. భారత్ వైపు నుంచి చూస్తే రష్యా, చైనా, మధ్యాసియా దేశాలు, అలాగే ఇరాన్ కూడా ఒకే టేబుల్ వద్ద కూర్చునే వేదిక. చైనాను భారత్ ప్రత్యర్థిలా కాకుండా భాగస్వామిగా చూడాలనే సందేశాన్ని పంపడానికి ఈ శిఖరాగ్ర సమావేశాన్ని చైనా ఉపయోగించుకుంది. స్థిరత్వం గురించి తరచుగా జరిగే చర్చలు మరింత విశ్వసనీయ సంబంధంగా మారగలవా అన్న విషయంలో భారత్‌కు ఈ సమావేశం ఒక పరీక్ష లాంటిది. భారత్‌లోని ప్రజలు వాస్తవాన్ని అర్థం చేసుకున్నారు. సరిహద్దు వివాదం ఇంకా పరిష్కారం కాలేదు. చైనాతో భారతదేశానికి 99 బిలియన్ ( సుమారు 8 లక్షల 72 వేల 470 కోట్లు) డాలర్ల వాణిజ్య లోటు రాజకీయంగా తలనొప్పిలా మిగిలిపోయింది. అయినప్పటికీ ఎంత కష్టమైనా సరే... చర్చలు అవసరమని భావిస్తున్నారు. ఆరు దేశాల చిన్న గ్రూప్‌గా ప్రారంభమైన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) ఇప్పుడు పది సభ్య దేశాలు, ఇద్దరు పరిశీలకులు, 14 చర్చా భాగస్వాములతో కూడిన సమూహంగా ఎదిగింది. ప్రస్తుతం ఇది ప్రాంతీయ సంస్థకు సంబంధించి అతిపెద్ద భౌగోళిక ప్రాంతానికి, ప్రపంచంలో ఎక్కువమంది జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తోంది. వివిధ దేశాలు ఎలా కలిసి పనిచేయవచ్చో ఎస్‌సీఓ ప్రపంచానికి చూపిస్తోందని ఆయన అంటున్నారు. ఇది ఇంకా పూర్తి కానప్పటికీ, దేశాలు కలిసి వస్తే పరస్పర సహకార పరిస్థితిని బలోపేతం చేయవచ్చనడానికి ఇది రుజువని ఆయన అన్నారు. ఈ సమీకరణంలో రష్యా పాత్ర తక్కువేం కాదు. రష్యా నుంచి భారత్ చౌకైన ముడి చమురును ఎక్కువగా కొనుగోలు చేసే దేశంగా మారింది.

# 4(గురువారం)న కర్నూలులో 730 వినాయక విగ్రహాల నిమజ్జనం

**నిమజ్జనం రోజున నగరంలో ట్రాఫిక్ మళ్ళింపు**

**వినాయక నిమజ్జనంను ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలి**

**నిమజ్జనానికి 1,858 మంది పోలీసులు**

**భారీ సంఖ్యలో పోలీసు బలగాల మోహరింపు**

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, సెప్టెంబర్ 2 (శ్రీచక్ర): కర్నూలులో 730 గణేష్ విగ్రహాల నిమజ్జనం సంధర్భంగా గురువారం 4 న జిల్లా పోలీసుశాఖ కట్టుదిట్టమైన భారీ భద్రతా చర్యలు చేపట్టిందని, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తెలిపారు. బందోబస్తు విధులలో అడిషనల్ ఎస్పీలు, 12 మంది డిఎస్పీలు, 72 మంది సిఐలు మరియు ఆర్ ఐలు , 146 మంది ఎస్సైలు, 412 మంది ఎఎస్సై మరియు హెడ్ కానిస్టేబుల్స్ , 718 మంది పోలీసు కానిస్టేబుల్స్ , 14 ఎఆర్ సెక్షన్లు, 34 మంది మహిళా పోలీసులు, 17 స్పెషల్ పార్టీ పోలీసులు, 459 మంది హోంగార్డులను మొత్తం 1,858 పోలీసులను మోహరింపజేశామన్నారు. ఎవరికీ అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిమజ్జన ప్రక్రియ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ గారు జిల్లా ప్రజలకు , గణేష్ ఉత్సవ విగ్రహ నిర్వహకులకు ఈ క్రింది సూచనలు, సలహాలు తెలియజేశారు. విగ్రహాల నిర్వహకులు సమయపాలన పాటిస్తూ విగ్రహాల ఊరేగింపుకు అవసరమైన వాహనాలను, క్రేన్ల ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విగ్రహాల ఊరేగింపు వాహనాల పై చిన్నపిల్లలు ఉండకుండా ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో కెసి కెనాల్ ఘాట్లు, కాలువలకు పిల్లలు, మహిళలను దూరంగా ఉంచాలన్నారు. ఊరేగింపులో వినాయక విగ్రహాలు తరలించే సమయంలో కరెంటు తీగలు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతరుల మనోభావాలను గౌరవించాలన్నారు. అల్లరి మూకలపై గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. బాంబు డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ బృందాలతో విస్తృత తనిఖీలు చేస్తున్నామన్నారు. అనుమానిత వస్తువులు గాని, వ్యక్తులు గాని తారసపడితే డయల్ 100 లేదా డయల్ 112 కు గాని, స్థానిక పోలీసులకు గాని ప్రజలు సమాచారం అందించాలన్నారు. నిమజ్జనం సంధర్భంగా కర్నూలు నగరంలో ట్రాఫిక్ మళ్ళింపు. వాహనచోదకులు, ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సహకరించాలి. గణేష్ నిమజ్జనం సంధర్భంగా సెప్టెంబర్ 4 వ తేది గురువారం ఉదయం 10 గంటల నుంచి గణేష్ నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు నగరంలో ట్రాఫిక్ ను మళ్లించినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. అత్యవసర ( 108, ఫైర్ , అంబులెన్సులు, పోలీసు వాహనాలు) సేవల కోసం పోలీసు వారితో అనుమతి పొందిన వాహనాలు మాత్రమే నిమజ్జన మార్గంలో అనుమతిస్తారు. 1) కర్నూలు ఆర్టీసి బస్టాండ్ నుండి రాజ్ విహార్ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్, వినాయక్ ఘాట్, గాయత్రి ఎస్టేట్ వరకు ఎటువంటి వాహనాలకు అనుమతి ఉండదు. వాహనాల రాక, పోకల నిషేధం ఉంటుంది. 2) కర్నూలు ఆర్టీసి బస్టాండ్ నుండి ఆర్టీసి బస్సులు, ఇతర వాహనాలను బళ్ళారి చౌరస్తా మీదుగా కల్లూరు చెన్నమ్మ సర్కిల్, గుత్తి పెట్రోల్ బంక్ , బిర్లా జంక్షన్ , మద్దూర్ నగర్ సర్కిల్ , సి. క్యాంపు మీదుగా నంద్యాల చెక్ పోస్టు వైపు వాహనాల రాక, పోకలు ఉంటాయి. 3) ఆత్మకూరు, నంద్యాల, నందికోట్కూరు, నంద్యాల చెక్ పోస్టు వైపు నుండి నగరంలోనికి వచ్చే వాహనాలు సి. క్యాంపు, బిర్లాగేట్ , గుత్తి పెట్రోల్ బంక్ నుండి కల్లూరు చెన్నమ్మ సర్కిల్ , బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు ఖీఅ బస్టాండ్ కు చేరుకుంటాయి. 4) హైదరాబాద్, గద్వాల, అలంపూర్ నుండి వచ్చే వాహనాలు తుంగభద్ర బ్రిడ్జి , సంతోష్ నగర్, బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు ఆర్టీసీ బస్టాండుకు చేరుకుంటాయి. 5) అనంతపురం, డోన్ నుండి వచ్చే వాహనాలు గుత్తి పెట్రోల్ బంకు, బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు ఆర్టిసీ బస్టాండ్ చేరుకుంటాయి. నిమజ్జనం పూర్తయిన తర్వాత నిమజ్జన వాహనాలు దేవనగర్ మీదుగా కృష్ణ నగర్ ఓ కల్లూరు బ్రిడ్జి మీదుగా బయటకు వెళతాయి. జిల్లా ప్రజలు, మతపెద్దలు, రాజకీయ పార్టీలు, యువత , మిడియా కర్నూలు నిమజ్జన ఉత్సవ కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు సహాయ సహాకారాలు అందించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**రక్తదాన శిబిరాలు విజయవంతం**

**మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న**





మంత్రాలయం, సెప్టెంబర్ 2,(శ్రీచక్ర) : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం టౌన్ లో ఆర్యవైశ్య కళ్యాణమండపంలో మంగళవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి కొరకు, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తూ అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశలో నడవడానికి పవన్ కళ్యాణ్ గట్టి కృషి చేస్తున్నారు. రాబోవు కాలంలో జనసేన పార్టీకి ఎన్డీఏ కూటమి భాగస్వామ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఎంతమంది అభ్యర్థులకు ఎమ్మెల్యే టికెట్లు ఇస్తే అంతమంది తప్పకుండా ఎమ్మెల్యేలుగా గెలిచి ఈసారి జనసేన పార్టీ సత్తా చాటుతామని వాల్మీకి బి లక్ష్మణ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రుణాంధ్రప్రదేశ్ నుంచి సువర్ణ ఆంధ్రప్రదేశ్ గా మారుస్తారని మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మణ తెలిపారు. కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేయడం జరిగింది. తదనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. మంత్రాలయం నియోజకవర్గం నాలుగు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు బివి రవిచంద్ర, సి వీరారెడ్డి, బజా రప్ప, సుమిత్ర పాల్గొన్నారు. ఈ సభకు సభాధ్యక్షులుగా బదినే హాల్ చిన్న ఉన్నారు. ముఖ్య అతిథులుగా పెద్దకడబూరు సింగిల్ విండో డైరెక్టర్ అనిమేష, మా దేవా,గోపాల్, ఆలీ భాష, సి నరసింహులు, రజాప్, చంద్రశేఖర్, మల్లికార్జున, సయ్యద్, ముదుకప్ప, జైపాల్, ఈరన్న, ఎర్రి స్వామి, సంఘీ నాగరాజ్, తిక్కయ్య, ఈ రప్ప, శంకర్, మరియు పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని సభను సూపర్ సక్సెస్ చేశారు.

# పాత్రికేయులపై ఆ గణనాథుని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలి

**టీడీపీ కార్పొరేటర్ కైపా పద్మాలతారెడ్డి**





కర్నూలు, సెప్టెంబర్ 2 (శ్రీచక్ర): పాత్రికేయులపై ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, విఘ్నహరుడు సంకటహర గణనాథుడు పాత్రికేయులపై చల్లని చూపు ప్రసరించి ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా రంగాలు మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని 17వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ కైపా పద్మాలతారెడ్డి అన్నారు. మంగళవారం పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శేషనాగా గణపతిని ఆమె దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రథమ పూజ యోగ్యుడు గణనాథుడు అనుగ్రహం కలిగితే ఏ ప్రయత్నం అయినా విజయవం తమవుతుందని, పాత్రికేయులు ప్రజలకు నిజమైన సమాచారం అందించే క్రమంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటారని, అలాంటి సందర్భాల్లో గణనాథుని ఆశీస్సులు ధైర్యం, సహనం, జ్ఞానాన్ని ప్రసాదిస్తాయన్నారు. పాత్రికేయుల ఐక్యతే వారి బలమని, సమాజంలో అవగాహన పెంపొందించడం లో మీడియా పాత్ర అపూర్వమని పేర్కొన్నారు. అలాగే గణనాథుని పూజలు సామాజిక ఐక్యత, సత్సంకల్పాల సాధనకు ప్రతీకలని ఆమె హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు సాయికుమార్ నాయుడు, మంజునాథ్ యాదవ్, విద్యాసాగర్, శ్రీనివాసులు, రామకృష్ణ, హరినాథ రెడ్డి, మక్బూల్ బాషా, విజయ్, పరమేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరిని నిర్మాణం స్థలం పరిశీలించిన శ్రీకాళహస్తి ఆర్డిఓ



నాగలాపురం,సెప్టెంబర్02(శ్రీచక్ర): శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణం నందు నూతన పుష్కరణ నిర్మాణం కొరకు దాతలు సహకారంతో గత నెలలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మంగళవారం నాడు దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి, సూచనలు మేరకు శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి ఆలయమును సందర్శించడం జరిగినది. వీరికి ×ఆలయ కార్యనిర్వహనాధికారిణి పి. లత ఆలయ అర్చకులు,స్థానిక నాయకులు సాదర స్వాగతం పలికి మర్యాదలు చేయడం జరిగినది. తదుపరి ఆలయం నందు నూతన పుష్కరిణి నిర్మాణం కొరకు ఎంపిక చేసిన స్థలమును మరియు అందుకు సంబంధించిన ప్లాన్ ఎస్టిమేట్స్ యొక్క వివరములు పరిశీలించడం జరిగినది. ఆలయ ప్రాంగణం నందు దాతల సహకారంతో నిర్మించుటకు ఏర్పాటు చేసిన పుష్కరిణి యొక్క స్థలము ఆగమ శాస్త్రం ప్రకారం ఎంపిక చేసిన దేవదాయశాఖ అసిస్టెంట్ స్థపతి వారి లేఖ మరియు దేవాదాయ శాఖ స్థబతి,అసిస్టెంట్ స్థబతి, డిప్యూటీ ఇంజనీర్,అసిస్టెంట్ ఇంజనీర్ ఆమోదించిన సైట్ ప్లాన్, పుష్కరిణి ప్లాన్,ఎస్టిమేట్స్ ప్రకారం దేవాదాయ శాఖ కమిషనర్ వారికి సిఫార్సు చేస్తూ నివేదిక పంపబడునని దేవస్థానం యొక్క అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని వివరించడం జరిగినది. నివేదిక అవసరమైన నకలు కాపీలను సంబంధించిన పూర్తి వివరములు సేకరించుటకు నాగులాపురం తహశీల్దార్ ని, సురుటపల్లి గ్రామ సచివాలయం సర్వేయర్ ని నియమించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,నాగలాపురం మండలం తహశీల్దార్ హనుమాన్ నాయక్,విఆర్ఓ నాగభూషణం,సురుటపల్లి సచివాలయం వీఆర్వో చంద్రశేఖర్,సురుటుపల్లి నాయకులు, సర్పంచ్,గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

## అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

వరదయ్యపాలెం,సెప్టెంబర్02(శ్రీచక్ర):విజిలెన్స్ ఎఓ రామాంజనేయ రెడ్డి,యస్ ఐ రామకృష్ణ మంగళవారం నాడు వరదయ్యపాలెం మండలం లోని పలు ఎరువులు దుకాణాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో రికార్డులు సరిగా లేని రూ 11,69,893 /-విలువగలపలుఎరువుల అమ్మకాలనునిలుపుదల చేశారు. రికార్డులు సరిగా నిర్వహించక పోయిన, పక్క రాష్ట్రాల కు ఎగుమతి చేసినా,ఏదేని కంపెనీ లకు విక్రయించిన చట్టపరమైన చర్యలు కు భాద్యుల కాగలరని హెచ్చరించారు. రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని,ఎం అర్ పి ధరలకే మరియు అనుమతి ఉన్న కంపెనీలు మాత్రమే క్రయవిక్రయాలు జరుపవలెనని ఆదేశించారు. అలాగే ఓ ఫామ్స్ లో అనుమతి ఉన్నవాటినే విక్రయాలు జరుపవలెనని తెలియజేసారు. ప్రతి దుకాణదారుడు ధరల పట్టికలో ప్రతిరోజూ వివరాలు పొందుపరచాలని తెలియజేసారు. ఈకార్యక్రమం లో వ్యవసాయ అధికారి అధికారి ప్రవీణ్ పాల్గొన్నారు.



## 90% రాయితీపై రాజ్మా విత్తనాలు పంపిణీ చేసిన ఏపీఎస్డీసీఎల్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



అల్లూరి సీతారామరాజు జిల్లా, సెప్టెంబర్ 2 (శ్రీచక్ర): అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు గ్రామంలో మంగళవారం 90% రాయితీపై రాజ్మా విత్తనాలు (ఖరీఫ్-2025) పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డిచే పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపి సీడ్స్ డైరెక్టర్ లు, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని నాయకులు, సీడ్స్ అధికారులు, జిల్లా లోని రైతులు పాల్గొన్నారు.

## నగరపాలక వినాయక మండపం వద్ద అన్నదానం



కర్నూలు, సెప్టెంబర్ 2 (శ్రీచక్ర): నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద కర్నూలు నగరపాలక సంస్థ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ హాజరై, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ శేషసాయి, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

### చింతల ముని నల్లారెడ్డి స్వామి ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బీవీ,





ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 2 (శ్రీ చక్ర ):- గోనెగండ్ల మండలంలోని జరుగు చింతలముని నల్లారెడ్డి స్వామి వారి ఉత్సవాల సందర్భంగా (దశమి) రోజు జరిగే ఏర్పాట్ల గురించి అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.గోనెగండ్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యలయంలో అధికారులతో ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా భక్తి శ్రద్ధలతో ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే గోనెగండ్ల మండల పరిధిలోని పలు గ్రామాల సమస్యలపై కూడా అధికారుల తో చర్చించారు.ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల తహసిల్దార్,ఎంపీడీఓ, ఇఓ ఆర్ డి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ, సి ఐ,టీడీపీ మండల అధ్యక్షులు మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు

మంత్రాలయం, సెప్టెంబర్ 2,(శ్రీచక్ర ) : మంత్రాలయం మండలంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మంత్రాలయంలోని రాఘవేంద్ర సర్కిల్ లో వైఎస్సార్ విగ్రహానికి వైసీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి , కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి , సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య లు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మాలపల్లి గ్రామంలో వైఎస్సార్సీపీ నాయకులు గురురాజరావు నేతృత్వంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రచ్చుమర్రి ,కల్లుదేవకుంట , చిలకలడోణ , సుంకేశ్వరి గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ ,వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, వైసీపీ నాయకులు గోరల్ కృష్ణ స్వామి, జనార్ధన్ రెడ్డి ,కురువ మల్లికార్జున,రాఘవేంద్ర ఆచారి, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి , వీరారెడ్డి, జిమ్మి తదితరులు ఉన్నారు.



# కర్నూలు మార్కెట్ యార్డ్ లో రైతుల నుండి మార్క్ ఫెడ్ 4817 క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేసింది

### రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత



కర్నూలు, సెప్టెంబర్ 02 (శ్రీచక్ర): ఉల్లి రైతులను ఆదుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని, గత మూడు రోజులుగా కర్నూలు మార్కెట్ యార్డు లో రైతుల నుండి 4817 క్వింటాళ్ల ఉల్లిని మార్క్ ఫెడ్ ద్వారా క్వింటాల్ రూ. 1200 లతో కొనుగోలు చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత తెలిపారు. మంగళవారం కర్నూలు మార్కెట్ యార్డ్ లో కమిషనర్ అధికారులతో కలిసి పర్యటించారు.. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు..ఉల్లి రైతులు నష్టపోకుండా ఉద్యాన,మార్కెటింగ్ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆగస్టు మాసంలో కురిసిన వర్షాల వల్ల నష్టపోతున్న ఉల్లి రైతులను తక్షణమే ఆదుకోవాలని ముఖ్యమంత్రి ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారని తెలిపారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1200 లు మద్దతు ధర ప్రకటించి, ఉల్లి కొనుగోలుకు తగిన చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఆదివారం నాడు 212 క్వింటాళ్లు, సోమవారం నాడు 15 25 క్వింటాళ్లు, మంగళవారం 3080 క్వింటాల్స్ మొత్తం 4817 క్వింటాళ్లను ఉల్లి ని మార్ఫెడ్ కొనుగోలు చేసిందని కమిషనర్ తెలిపారు.. ట్రేడర్ల ద్వారా సోమవారం, మంగళవారం రెండు రోజుల్లో కేవలం 233 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు జరిగిందని కమిషనర్ తెలిపారు.రైతు బజార్ లు మరియు మార్క్ ఫెడ్ ద్వారా మొత్తం 5846 క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేశామని కమిషనర్ తెలిపారు. ఫీల్డ్ లో ఉన్న 3400 మెట్రిక్ టన్నుల ఉల్లిని కొనుగోలు చేసేందుకు అధికారులు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. ఏ ఒక్క ఉల్లి రైతు కూడా నష్ట పోకూడదని రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలు చేస్తుందని కమిషనర్ పేర్కొన్నారు.. కావున రైతులు తొందర పడి పంటను కోయవద్దని, కోతకు వచ్చేవరకు తమ పొలంలో ఉంచి గడ్డ మంచి సైజుకు వచ్చిన తరువాత కోత మొదలు పెట్టాలని, మరియు ఉల్లిని బాగా ఆరబెట్టుకుని, గ్రేడింగ్ చేసి, మార్కెట్ కి తీసుకురావాలని కమిషనర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జెడి రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడి నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో చేపడుతున్న సుందరీకరణ, రోడ్ల నిర్మాణ పనులను సెప్టెంబర్ 30 వ తేదీ నాటికి పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, సెప్టెంబర్ 02 (శ్రీచక్ర): నగరంలో చేపడుతున్న సుందరీకరణ, రోడ్ల నిర్మాణ పనులను సెప్టెంబర్ 30 వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మంగళవారం నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాల, విజ్ఞాన మందిర్, బంగారు పేట, మున్సిపల్ కార్యాలయం, సుంకేసుల రోడ్, తదితర ప్రాంతాల్లో కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ, రోడ్డు నిర్మాణం, సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి క్యాంప్ నుండి విజ్ఞాన మందిర్ వరకు, విజ్ఞాన మందిర్ నుండి బి క్యాంప్ ఆటో స్టాండ్ వరకు జరుగుతున్న రోడ్ విస్తరణ పనులు, బంగారు పేట జంక్షన్ నుండి ఆర్ ఎస్ రోడ్ వరకు చేపడుతున్న కొత్త డివైడర్ నిర్మాణం, సుందరీకరణ పనులు, మదర్ థెరిసా సర్కిల్ నుండి ఘంటసాల సర్కిల్ వరకు జరుగుతున్న కొత్త డివైడర్ నిర్మాణం, సుందరీకరణ పనులు, సెయింట్ జోసెఫ్ కాలేజ్ నుంచి హిందూ స్మశాన వాటిక వరకు జరుగుతున్న రోడ్ విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ పనులకు సంబంధించి నిధులు మంజూరు చేసి ఇప్పటికి 6 నెలలు పూర్తి అయిందని, ఇప్పటికీ కూడా పనులు పూర్తి చేయకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. ఈ పనులను సెప్టెంబర్ 30 వ తేదీ నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు నాణ్యతగా కూడా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..2025- 26 సంవత్సరానికి సంబంధించి నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ కింద నిధులు విడుదల కానున్నాయని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.అనంతరం మునగాలపాడు సర్కిల్ వద్ద , సంతోష్ నగర్ సర్వీస్ రోడ్ వద్ద ఉన్న పాట్ హోల్ ల ను పూడ్చి, రోడ్ల మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు. అనంతరం వినాయక ఘాట్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు..వినాయక నిమజనం కార్యక్రమానికి సంబంధించి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు పకడ్బందీగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, మున్సిపల్ కార్యాలయం ఎస్ఈ శేష సాయి, మున్సిపల్ ఇంజనీర్ లు, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి :జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటేల్





కర్నూలు, సెప్టెంబర్ 2 (శ్రీచక్ర): గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటేల్ అన్నారు . మంగళవారం కర్నూలు సమాచార శాఖ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ గణపతిని జిల్లా ఎస్పీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎష్పి మాట్లాడుతూ మాట్లాడుతూ గణనాథుని ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆరోగ్యంగా,ఆనందంగా, సుఖశాంతులతో ఉండాలని కోరారు.అదే విధంగా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగాలని ఎష్పి ఆకాంక్షించారు.అనంతరం పాత్రికేయ ఉత్సవ గణపతి సమితి సభ్యులు జిల్లా ఎస్పీని సత్కరించారు . ఈ సన్మాన కార్యక్రమంలో పాత్రికేయ ఉత్సవ సమితి నాయకులు మలపల మంజునాథ్ యాదవ్, రామకృష్ణ,.వెంకట సుబ్బయ్య. సాయికుమార్ నాయుడు కాపు హరినాథ్ రెడ్డి, శ్రీనివాసులు, శ్రీనాథ్ రెడ్డి,అవినాష్ శెట్టి, హరి కృష్ణ, మల్లికార్జున, గంగాధర్,ఇస్మాయిల్, ఆసిఫ్,రాఘవేంద్ర, మధు, పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ మంత్రాలయానికి ప్రతి ఒక్కరు సహకరించాలి :శ్రీ మఠం పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు





మంత్రాలయం , సెప్టెంబర్ 2, (శ్రీచక్ర) : స్వచ్ఛత మంత్రాలయం క్షేత్రంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు తీర్థులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన మంత్రాలయంలోని రాఘవేంద్రస్వామి మఠం ఆవరణలో కర్ణాటక మాజీ మంత్రి అరవింద్ నింబావాలి , ఎమ్మెల్యే మంజుల నింబావాలివళి ఆధ్వర్యంలో సుమారు 1500 మంది కన్నడ భక్తులతో స్వచ్ఛ సుందర మంత్రాలయం కార్యక్రమంలో స్వామిజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ మంత్రాలయం యొక్క పవిత్రతను , స్వచ్ఛతను మనసులో ఉంచుకొని రాఘవేంద్ర స్వామి సేవ రూపంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న స్వచ్ఛ సుందర మంత్రాలయం కార్యక్రమం చేపడుతున్న మాజీ మంత్రి అరవింద్ నింబావాలి వారి సతీమణి మంజుల నింబావాలికి పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు వారిని అభినందించారు.వారి తో పాటు మఠం శిష్యులు , రాఘవేంద్రస్వామి భక్తులు , బెంగళూరుకు చెందిన సుబ్బాన్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం శ్రీ మఠం ప్రాకారం ,మధ్వ కారిడార్ , ప్రధాన రహదారి , తుంగభద్ర నది తీరం, ఆర్టిసి బస్టాండ్, మాధవరం రోడ్డు తదితర ప్రాంతాలలో కన్నడ భక్తులు చెత్తను సేకరించి శుభ్రం చేశారు. చెత్త సేకరణకు అవసరమైన పరికరాలను సమకూర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు , ఇంజినీర్ సురేష్ కోనాపూర్ , బెంగళూరు మండల అధ్యక్షులు శ్రీధర్ , మఠం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కబ్జాదారుల కోరల్లో ప్రభుత్వ స్థలాలు, కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కబ్జాకు గురవుతున్న పట్టించుకోని మున్సిపల్ శాఖ అధికారులు,





ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 2 (శ్రీచక్ర):-ఎమ్మిగనూరుపట్టణంలోని మున్సిపా లిటీ పరిధిలో ఉన్న ఎస్ఎంటి కాలనీ, మరియు మైనారిటీ కాలనీలలో కోట్లాది రూపాయలు విలువచేసే ప్రభుత్వ స్థలాలన్నీ కబ్జాకు గురవుతున్న సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు మాత్రం చూసి,చూడన ట్లుగా వ్యవహరించడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణంలో ని కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని,క్రిమినల్ కేసులు నమోదు చేసి, ఆ విలువైన స్థలాలను కబ్జా కోరల నుండి విముక్తి కల్పించి, సంబంధిత మున్సిపల్ శాఖ అధికారు లు స్పందించి వెంటనే అక్రమార్కుల కోరల్లో నుండి ప్రభుత్వ స్థలాలకు విముక్తి కల్పించి, అక్రమంగా కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను వెంటనే తిరిగి మున్సిపల్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకోవాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

## ఘనంగా జనసేన అధినేత,డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



వరదయ్యపాలెం,సెప్టెంబర్ 02(శ్రీచక్ర):సత్యవేడు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కొప్పుల లావణ్య కుమార్ ఆదేశాలు మేరకు,వరదయ్య పాల్లెం మండలం నందు మండల పార్టీ అధ్యక్షులు అంబటి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.మంగళవారం నాడు వరదయ్యపాల్లెం బస్టాండ్ ఆవరణలో కేక్ కటింగ్,అన్నదాన కార్యక్రమం చేశారు.జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని అంగరంగ వైభోగంగా జరిపించారు.ఉప అధ్యక్షులు తులసి రామ్,ప్రధాన కార్యదర్శులు యంపళ్ళ వెంకటేష్,వసంత్ కుమార్,ఫజల్ రెహమాన్,కేశవ,కార్యదర్శులు పరుశు రామ్,ప్రధ్వీ,స్వరూప్, మునిరత్న, వినోద్, రంజిత్,సాయి,వీర మహిళల సభీహ భాను,జనసేన నాయకులు గోపి,పాల చెంగయ్య ,కంచర పాల్లెం రమేష్, అనిల్,భాగ్యరాజు,దివాకర్, చెంగయ్య,యుగంధర్, వెంకటేష్, అభిమానుల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



కోట సెప్టెంబర్ 2 (శ్రీ చక్ర):మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 16వ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్చి రమ్య గ్రౌండ్స్ వద్ద వైయస్సార్ సిపి అభిమానులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఇంటలెక్షన్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.సుబ్రహ్మణ్యం రెడ్డి, వైయస్సార్ అభిమానులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఎస్ వి.సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వారు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలనుగురించిముఖ్యంగాఆరోగ్యశ్రీ,108,ఫీజు రీయింబర్స్మెంట్ రైతులకు ఉచిత విద్యుత్తు మొదలగు సంక్షేమ పథకాలు పేదలకు ఎంతో ఉపయోగపడ్డాయని కొనయాడారు.వారులేనిలోటు తీరనిదని తెలియజేశారు.

## అంగన్వాడి స్కూలుకు గ్యాస్ స్టవ్ అందజేత




కోట సెప్టెంబర్2(శ్రీ చక్ర):కోట మండలం తిన్నెలపూడి పంచాయతీ లోని లక్ష్మక్క కండ్రిగ నందు ఉన్న అంగన్వాడి స్కూల్ కు వైసిపి రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ,నవ్యాంధ్రప్రదేశ్ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనూపూరు. జగదీష్ ఆయన సొంత నిధులతో గ్యాస్ స్టవ్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పారిచర్ల సుజాత, అంగన్వాడి హెల్పర్ కట్టా.ఈశ్వరమ్మ,గ్రామప్రజలుపురిణి.సులోచన, సూళ్లూరు.రాజేశ్వరి,పురిణి.శ్రావణి, నాటారి.సుదర్శనమ్మ,తదితరులు పాల్గొన్నారు

## ఆరూరులో లో దేవా రెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా 16వ వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

కోట సెప్టెంబర్ 2 (శ్రీ చక్ర):రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు చిట్టమూరు మండలంలోని ఆరూరుగ్రామంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దేవా రెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవా రెడ్డి సుధాకర్ రెడ్డి,స్థానిక వైసిపి నాయకులతో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అదేవిధంగా ఆరూరు గ్రామంలో మొక్కలు నాటడం,సచివాలయ సిబ్బందికి స్వీట్లు పంచడం జరిగింది.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదల పక్షపాతి,రైతు బాంధవుడు వై.ఎస్. రాజశేఖరెడ్డి అని కొనియాడారు.రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమాన్ని సమపాళ్లలో అందించిన అభివృద్ధి ప్రదాత వైయస్సార్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తత్తి మంచి భాస్కర్ ,అట్లా సురేష్,మల్లి మస్తాన్,పల్లం.నారాయణ,నాగరాజు, రాఘవేంద్ర, కస్తూర్, ముత్యాలు, చిరంజీవి,రాజా,కిరణ్, రమేష్, ధనయ్య,తదితరులు పాల్గొన్నారు.



## కేసులకు భయపడే ప్రసక్తే లేదు...,

### ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాడుతాం..,
### వైసీపీ యువ నాయకులు చిల్లకూరు. సాయి ప్రసాద్ రెడ్డి వెల్లడి

కోట సెప్టెంబర్ 2 (శ్రీ చక్ర): కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులపై లేనిపోని కేసులు బనాయిస్తే భయపడే ప్రసక్తే లేదని వైఎస్ఆర్సిపి యువ నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలోని కోట క్రాస్ రోడ్డు వద్ద దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. మొట్టమొదటగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు వైఎస్ఆర్సిపి నాయుకులుగా ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రతిపక్ష పార్టీ తరఫున హామీలను నెరవేర్చాలని కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులపై ఎన్ని కేసులు బనాయించిన తగ్గేదేలేదని తెలిపారు.ఈ సందర్భంగా కోట మండల వైసీపీ కన్వీనర్ పలగాటి. సంపత్ కుమార్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి ఉప్పల.ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన నిలబడి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని తెలిపారు.కూటమి ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి,దేవారెడ్డి నాగూర్ రెడ్డి, సన్నారెడ్డి చెంచు రాఘవరెడ్డి, దువ్వూరు.వెంకు రెడ్డి,పాదర్తి రాధాకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్,పాపా రెడ్డి శశిధర్ రెడ్డి,సుధా రెడ్డి,చంద్రారెడ్డి,సూళ్లూరు పరంధామయ్య,కనుపూరు జగదీష్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు




## రాజశేఖరరెడ్డి సంక్షేమ పథకాల ప్రదాత

### రాజ్యసభ సభ్యులు బోస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతికి వైసీపీ శ్రేణులు నివాళులు




రామచంద్రపురం, సెప్టెంబర్ 2 (శ్రీచక్ర)ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోసంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో నిలిచిన దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి అని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. ఈ మేరకు దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా రాజ్యసభ సభ్యుల పిల్లి సుభాష్ చంద్రబోస్ ఆయన తనయుడు రామచంద్రపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా గల గల వైయస్ఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ నాలుగుసార్లు కడప ఎంపీగా ,ఆరుసార్లు పులివెందుల శాసనసభ స్థానానికి ఎమ్మెల్యేగా ఆయన పోటీ చేసి ప్రతి ఎన్నికల్లో విజయం సాధించారన్నారు. రాజకీయాలలో 2003లో మండుటెండలో 1500 కి.మీ మూడు నెలలపాటు పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన నేత రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ముఖ్యమంత్రిగా 108, ఆరోగ్యశ్రీ పథకాలతో పాటు రైతులకు రుణమాఫీ చేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాల పిల్లల ఉన్నత విద్య కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పేరుతో విప్లవతమైన పథకానికి ఆయన శ్రీకారం చుట్టారని బోస్ తెలిపారు .ి వైయస్ఆర్ కాంగ్రెస పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, అనుబంధ విభాగ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు విచ్చేసి దివంగత మహానేత రాజశేఖరరెడ్డిని స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.

## ప్రజలు మెచ్చిన జన నాయకుడు పవన్ కళ్యాణ్!

**పవన్ రీల్ హీరో కాదు రియల్ హీరో.**
**పండుగలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వేడుకలు**
**శీల గ్రామంలో వేడుకలకు మంత్రి సుభాష్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి**









కాజులూరు, సెప్టెంబర్ 2( శ్రీచక్ర) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కాజులూరు మండలంలో విస్తృతంగా ఆయన అభిమానులు, జనసేన పార్టీ శ్రేణులు,కూటమి పార్టీకి చెందిన నేతలు ఒక పండుగలా నిర్వహించారు. రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పలుచోట్ల రక్తదాన శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాజులూరు మండలం శీల గ్రామంలో పవన్ కళ్యాణ్ అభిమాని, మండల జనసేన పార్టీ యువత అధ్యక్షులు కూనప రెడ్డి శివకృష్ణ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యంగా విచ్చేసిన మంత్రి సుభాష్ మాట్లాడుతూ జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు, అవమానాలు ఎదురైనా అంతిమం గా రికార్డు విజయం సాధించిన జన సేనాని పవన్ కళ్యాణ్ ప్రజా సేవలో తనదైన ముద్ర వేస్తున్నార న్నారు. పవన్ ఒక ప్రభంజనం.. ఆయన మాట ప్రకంపనం.. జనహితం ఆయన అభిమతం అని అభివర్ణించారు. ప్రజాసేవలో పవన్ కళ్యాణ్ చూపిస్తున్న అంకితభావం చిరస్మరణీయంగా నిలబడుతుందన్నారు. పవన్ కళ్యాణ్ సినీ, రాజకీయ ప్రయాణం విశిష్టమైనదని, రెండింటిలోనూ స్టార్ డమ్ సంపాదించుకున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. తెలుగు తల్లికి, తెలుగు కళామతల్లికి ముద్దుబిడ్డ పవన్ కళ్యాణ్ అని రాజకీయ, సినీ రంగాల్లో ఆయన ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి సుభాష్ పేర్కొన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడుతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నారని, ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నారని మంత్రి సుభాష్ తెలిపారు.మరో ముఖ్య అతిథి జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ అధినేత ఆకాంక్ష మేరకు, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక సేవలో మేము సైతం అంటూ సేవలు అందిస్తున్నామన్నారు. ఓటమి గెలుపు నాకు పునాది అనే బలమైన మాటను పవన్ కళ్యాణ్ జీవితంలో నిరూపణ అయిందన్నారు. శీల గ్రామంలో మండల జనసేన యువత అధ్యక్షులు శివకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన పవన అభిమానులకు చంద్రశేఖర్ ఈసందర్భంగా అభినందనలు తెలియజేశారు. కాజులూరు మండలజనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శీల గ్రామం అభివృద్ధి మంత్రి సుభాష్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని ముఖ్యంగా ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని శీల గ్రామం నుండి యానం వెళ్లే రహదారిని బిటి రోడ్డుగా వేసేందుకు నిధులు మంజూరు చేసి రహదారి పనులు ప్రారంభించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ కి శీల గ్రామం తరఫున శివకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.తొలుత గ్రామంలో వంగవీటి మోహన్రంగా నిలువెత్తు విగ్రహానికి మంత్రి సుభాష్ ,చంద్రశేఖర్లు పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా మహాత్మా గాంధీ అల్లూరి సీతారామరాజు, వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేకులు కట్ చేసి జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. పార్టీ అభిమానులు, కూటమినేతలు , పవన్ అభిమానులకు మంత్రి సుభాష ,ఇన్చార్జి చంద్రశేఖర్లు కేకును తినిపించారు. ఈకార్యక్రమంలో గరగ కొండలరావు,వాసిరెడ్డి వీరబాబు,ముమ్మిడి గోపయ్య,వాసిరెడ్డి శ్రీను,యరంశెట్టి శ్రీనుకోదండపాణి,గుంటముక్కల మహేంద్ర కుమార్,కోటిపల్లి లక్ష్మణ్,మందపల్లి పండు,ముసలి సత్యనారాయణ,పంపన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.అదేవిదంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకుని కాజులూరు మండల పరిధిలో కుయ్యేరు,దుగ్గదూరు, కాజులూరు, మంజేరు,తర్లంపూడి, గొల్లపాలెం, జగన్నాథగిరి, తదితర గ్రామాల్లో మంత్రి సుభాష్ , జనసేన పార్టీ ఇన్చార్జి హోల్సేల్ చంద్రశేఖర్లు ముఖ్య అతిథులుగా హాజరై ఆయాచోట్ల పవన్ పుట్టినరోజు పురస్కరించుకుని కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు.కేకుని తినిపించి తమ అభిమాన నాయకునిపై అభిమానాన్ని చాటుకున్నారు. వీరితో పాటు, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షులు బోండా వెంకట నరసింహనాయుడు , జగన్నాధ్గిరి సొసైటీ అధ్యక్షులు కొండమూరు సత్యనారాయణ,డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు లకాని కృష్ణ చైతన్య, నీటి సంఘం అధ్యక్షులు, మాచారెడ్డి, జనసేన నాయకులు కొమ్మిరెడ్డి సురేష్, సంపత్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాది పుష్పావతి,పవన్ కళ్యాణ్ అభిమానులు, జన సైనికులు, వీర మహిళలుఆయా గ్రామాల స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు సేవా కేంద్రాల్లో ఎలుకలు నియంత్రణపై అవగాహన: వ్యవసాయ అధికార అశోక్

కాజులూరు, సెప్టెంబర్ 2 (శ్రీచక్ర) కాజులూరు మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాలలో బుధవారం ఎలుకల నియంత్రణపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి వి.అశోక్ పేర్కొన్నారు.ఈమేరకు ఆయన మంగళవారం ఈవిషయాన్ని ఒక ప్రకటనలో తెలిపారు.ఈకార్యక్రామానికి వ్యవసాయ శాఖ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు,గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు వినియోగించు కోవాలని కోరారు.ఎలుకల వల్ల పంటలకు ఏర్పడే నష్టం చాలా తీవ్రమైనదిగా ఉండటంతో, వాటిని సమర్ధవంతంగా నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని,ఈ సందర్భంగా రైతులకు ఎలుకల బొరియల గుర్తింపు, వాటి నివారణ పద్ధతులు, అందుబాటులో ఉన్న పద్ధతులపై అవగాహన కల్పించనున్నట్లు తెలియజేశారు.అధికారులు, రైతులకు సూచించినట్లు, ఈ ప్రచారంలో భాగంగా అందించబడిన ఎలుకల మందు ను (బ్రోమోడయోలీన్) సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని, తమ పంటలను ఎలుకల నుండి రక్షించుకోవాలని ఈసందర్భంగా విజ్ఞప్తి చేసారు.మండలంలోని అందరు రైతులు తమకు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రాలను సంప్రదించి, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఎంతో అశోక్ పేర్కొన్నారు.



## అన్నా క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపన (పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు)

జీలుగుమిల్లి సెప్టెంబర్ 2 ( శ్రీ చక్ర)ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలో మంగళవారం పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నా క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బాలరాజు మాట్లాడుతూ పేద ప్రజల ఆకలితో ఉండకుండా తక్కువ ధరకే శుభ్రమైన ఆహారం అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని కొనియాడారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన భోజనం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది అని నియోజకవర్గంలో మొదటి అన్నా క్యాంటీన్ జీలుగుమిల్లిలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మండల కేంద్రంలో క్యాంటీన్ ఏర్పడటం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి రవికుమార్ మండల ప్రెసిడెంట్ పశుపులేటి రాము టిడిపి మండల అధ్యక్షులు సుంకవెల్లి సాయి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# జనవరి నుంచి క్వాంటమ్ సేవలు

అమరావతి, సెప్టెంబర్ 2,ఏపీలో తొలి క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చదరపు అడుగుకు రూ.30 అద్దె చొప్పున ఐబీఎంకు కేటాయిస్తూ ప్రభుత్వ ఐటీ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం.. ప్రభుత్వ సంస్థగా దీనిని ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు కోసం సీఆర్డీఏ ఇప్పటికే 50 ఎకరాల స్థలం కూడా కేటాయించింది. ప్రభుత్వ సంస్థగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఒఖిఅఅ) ఏర్పాటు కానుంది. తాజాగా ఏక్యూసీసీలో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చదరపు అడుగుకు రూ.30లు అద్దె చెల్లించేలా ఏపీ ప్రభుత్వం రాయితీపై ఐబీఎం సంస్థకు భూములు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనికి బదులుగా ఐబీఎం సంస్థ 4 ఏళ్ల పాటు ఏడాదికి 365 గంటల ఫ్రీ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వానికి కేటాయించనుంది.ఈ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వ సంస్థలు, విద్యాపరమైన అంశాలకు కేటాయిస్తారు. ఈ మేరకు ఏపీ ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్.. తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు అమరావతి క్వాంటం వ్యాలీ లో 2000 చదరపు అడుగుల్లో.. 133 క్యూబిట్, 5కె గేట్స్ క్వాంటం కంప్యూటర్‌ను ఐబీఎం సంస్థ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. మరోవైపు అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో వివిధ శాఖల అధికారులను బోర్డు డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. అమరావతిని టెక్నాలజీ హబ్‌గా మార్చా?లనే ఉద్దేశంతో అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నారు.రూ.4,000 కోట్లతో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. 2026 జనవరి నాటికి క్వాంటం వ్యాలీ కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. దీని ద్వారా 15 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. జాతీయ క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు ప్రభుత్వానికి సహకారం అందించనున్నాయి. ఎల్‌అండ్‌టీ సంస్థ మౌలిక సదుపాయాలు కల్పిస్తే.. హైబ్రిడ్ కంప్యూటింగ్ సొల్యూషన్లు, క్వాంటం కంప్యూటింగ్ సేవలను టీసీఎస్ అందిస్తుంది. ఐబీఎం సంస్థ దేశంలోనే అత్యంత వేగవంతమైన క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుచేస్తుంది.

# కైలాసగిరిలో పొడవైన గాజు వంతెన...

విశాఖపట్టణం,సెప్టెంబర్ 2, ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధికి అనేక ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ క్రమంలోనే దేశంలోనే అతి పొడవైన గాజు వంతెన ఏపీలో ఏర్పాటువుతోంది. విశాఖపట్నం సిగలో మరో మణిహారంలా కైలాసగిరి వద్ద గ్లాస్ స్కైవాక్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసుకుంది. త్వరలోనే ఈ గాజు వంతెన పర్యాటకులకు అందుబాటులోకి రానుంది. 50 మీటర్ల పొడవుతో ఉండే ఈ వంతెనపై తిరుగుతూ ప్రకృతి ప్రేమికులు సాగర తీరం అందాలను వీక్షించవచ్చు.పర్యాటక రంగం అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. హోమ్‌స్టేలు, ఎయిర్‌డ్రోమ్స్ వంటి వినూత్న ఆలోచనలు చేస్తోంది. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వరంగా ఉన్న సముద్ర తీరాన్ని పర్యాటక రంగం అభివృద్ధికి ఉపయోగించుకునేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. తీర ప్రాంతాలను టూరిస్ట్ స్పాట్‌లుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉంది. ఈ నేపథ్యంలోనే సముద్ర తీర ప్రాంతం వెంబడి పర్యాటక పరంగా



అనే అభివృద్ధి పనులు చేపడుతున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెస్ట్ టూరిస్ట్ స్పాట్ ఏంటంటే ఠక్కున చెప్పేమాట .. విశాఖపట్నం. అలల జోరు.. సాగర హోరుతో సాగర తీరం విశాఖ పర్యాటకులను కట్టిపడేస్తూ ఉంటుంది. అలాంటి విశాఖపట్నం సిగలో త్వరలోనే మరో మణిహారం చేరనుందిభారతదేశంలోనే అత్యంత పొడవైన గాజు వంతెన విశాఖపట్నంలో నిర్మిస్తున్నారు. దీని నిర్మాణం కూడా పూర్తైంది. రెండు నుంచి మూడు వారాల్లో ఈ గ్లాస్ బ్రిడ్జిని ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. విశాఖలో పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో భాగంగా.. దేశంలోనే అతి పొడవైన కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ వంతెనను కైలాసగిరి వద్ద నిర్మిస్తున్నారు. కైలాసగిరి వద్ద టైటానిక్ వ్యూపాయింట్‌కు సమీపంలో 50 మీటర్ల పొడవుతో ఈ గ్లాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నారు. ప్రకృతి సౌందర్యం, సముద్రపు అందాలను ఆకాశం నుంచి వీక్షించేలా.. ప్రకృతి ప్రేమికులకు, సాహస ప్రియులకు, ఈ గ్లాస్ స్కైవాక్ బ్రిడ్జి మరిచిపోలేని, మరపురాని అనుభవాన్ని అందించనుంది.మరోవైపు కైలాసగిరి గాజు వంతెన నిర్మాణాన్ని 2024లో ప్రారంభించారు. ఇందుకోసం సుమారుగా ఆరు కోట్లు ఖర్చు చేస్తున్నట్లు అంచనా. ఈ వంతెన అందుబాటులోకి వస్తే మన దేశంలోని అతి పొడవైన కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ వంతెనగా రికార్డులకు ఎక్కుతుంది.ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ గాజు వంతెనను నిర్మిస్తున్నారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్డీఏ)తో పాటు కొన్ని ప్రైవేట్ సంస్థలు ఇందులో పాలుపంచుకున్నాయి. ఈ గాజు వంతెనపై ఒకేసారి 40 మంది వరకూ నిల్చుని ప్రకృతి అందాలు ఆస్వాదించేలా నిర్మిస్తున్నారు.మనదేశంలో అత్యంత పొడవైన గాజు వంతెనగా ప్రస్తుతం కేరళలోని వాగమోన్ గ్లాస్ బ్రిడ్జి ఉంది. దీని పొడవు 40 మీటర్లు. అయితే కైలాసగిరి స్కైవాక్ వంతెన అందుబాటులోకి వస్తే.. విశాఖపట్నం గాజు వంతెన ఆ రికార్డులను బద్ధలు కొట్టనుంది. దేశంలోనే పొడవైన గాజు వంతెనగా నిలుస్తుంది.

## ములగలంపల్లి లో ఘనంగా నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



జీలుగుమిల్లి సెప్టెంబర్ 2 (శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని ములగలంపల్లి గ్రామంలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైయస్సార్సీపి నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు మాట్లాడుతూ రైతు రుణమాఫీ పేదల సంక్షేమానికి మార్గదర్శిగా ఆరోగ్యశ్రీ జల యజ్ఞం వంటి పథకాల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయనకు ఇవే మా వినమ్ర నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపి నాయకులు చందా ప్రసాదు . బోదా శ్రీనివాసరెడ్డి. గాంధీ. చి రి జగదాంబ. మల్లం వసంతరావు. ప్రేమ్ కుమార్ .వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పవన్ జాతీయ ఆలోచనలు..

కాకినాడ, సెప్టెంబర్ 2, జనసేన పార్టీ జాతీయ పార్టీ అవుతుందని ప్రకటించి పవన్ కల్యాణ్ మరో బీఆర్ఎస్ గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లే ఉంది. కేసీఆర్ కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలోకి వచ్చి తర్వాత అత్యాశతో జాతీయ పార్టీగా మార్చారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్రసమితిగా పేరు మార్చి 2023 ఎన్నికల్లో చేతులు కాల్చుకున్నారు. జనం ఓడించారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ కూడా ముందు ఆంధ్రప్రదేశ్ లో పార్టీని విస్తరణపై దృష్టి పెట్టాల్సిన సమయంలో పవన్ కల్యాణ్ కూడా తాను జాతీయ పార్టీ అవుతుందని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. అసలు కొన్ని జిల్లాల్లో పార్టీకే దిక్కులేని పరిస్థితుల్లో జాతీయ పార్టీగా ఎలా మారుతుందని ప్రశ్నిస్తున్నారు. పవన్ కల్యాణ్ జనంలోకి పెద్దగా వెళ్లలేరు. ఆయనకు అభిమానుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఆయన మిగిలిన రాజకీయ పార్టీల అగ్రనేతల తరహాల్లో రోడ్ షోలు, ప్రజల్లోకి వెళ్లడం వంటివి చేయలేరు. ఆయనను తాకాలని ఫ్యాన్స్ తపించిపోతుంటారు. గతంలోనూ అనేక సమయంలో పవన్ కల్యాణ్ జనంలోకి వచ్చినప్పుడు ప్రమాదాలు జరిగాయి. ఒక సమయంలో ఆయనను కూడా అభిమాని నెట్టివేయడంతో కారుపై నిల్చున్న పవన్ కల్యాణ్ పడిపోయారు. ఇలాంటి ఘటనల తర్వాత ఆయన ఇంటర్నల్ మీటింగ్ లు, బహిరంగ సభలకు మాత్రమే పరిమితమయ్యారు. దీంతో పాటు ఆయన ఎక్కువగా పర్యటనలు చేయడానికి కూడా సుముఖత చూపరు. అవసరమైన సమయంలో తప్పించి జనంలోకి రారన్న విమర్శలు పవన్ కల్యాణ్ పై ఉన్నాయి. 2014లో జనసేన పార్టీ పెట్టిన తర్వాత 2019 ఎన్నికల్లో తొలిసారి కమ్యునిస్టులు, బీఎస్పీలతో కలసి పోటీ చేసి సింగిల్ స్థానం కూడా సాధించలేకపోయారు. అయితే 2024 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఏర్పడటంతో 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ, రెండు పార్లమెంటు నియోజకవర్గాల్లో గెలిచి హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పోలిస్తే ఆయన ప్రజలలోకి వెళ్లడం తక్కువ సార్లే అని చెప్పాలి. గెలిచిన ఏడాది తర్వాత విశాఖలో పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకూ గెలిచిన నియోజకవర్గాల్లోనే అయన పర్యటించలేదు.ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జనసేన కు బూత్ లెవెల్ కమిటీలు లేవు. ఈ పరిస్థితుల్లో పవన్ కల్యాణ్ జాతీయ పార్టీ

## సోషల్ మీడియాలో సెటైర్లు

అని చెప్పడంపై పలువురు సోషల్ మీడియా వేదికగా ఎద్దేవా చేస్తున్నారు.మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడులో తమను కోరుకుంటున్నారని, తనను అభిమానించే వారేనని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. తనకు సిద్ధాంతాలను ఉన్నాయని వాటి ప్రకారమే తాను జనసేన పార్టీని జాతీయ పార్టీగా మలుస్తానని ఆత్మవిశ్వాసంతో పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. అయితే అక్కడ పార్టీలను కాదని మీకు అండగా నిలిచే అవకాశం లేదన్నది కూడా వాస్తవం. అయితే ముందు పొరుగున ఉన్న తెలంగాణలో కనీసం పోటీ చేయలేని పరిస్థితుల్లో ఉండి, అభిమానులు, కులానికి సంబంధించిన వాళ్లు అత్యధికంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లోనే సొంతంగా ఎదగలేని, పోటీ చేసినా గెలవలేని పరిస్థితుల్లో ఉన్న పవన్ కల్యాణ్ జాతీయ పార్టీ అని చెప్పి చేతులు కాల్చుకోవడమేనని అంటున్నారు. ముందు ఆంధ్రప్రదేశ్ లో జనసేను బలోపేతం చేయాలని పార్టీ నేతలే ఆఫ్ ది రికార్డుగా చెబుతున్నారు. అత్యాశకు, అనవసర రాద్ధాంతాలకు పోయి పార్టీని జాతీయ పార్టీగా మలచి అసలుకే ఎసరు తెచ్చుకోవద్దని హితవు కూడా పలుకుతున్నారు.దసరా తర్వాత త్రిశూల్ విధానంవిశాఖ వేదికగా నిర్వహించిన సేనతో సేనాని సభలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ బలోపేతానికి దసరా తర్వాత త్రిశూల వ్యూహం అనుసరిస్తామని తేల్చి చెప్పారు. పార్టీ పెట్టినప్పటి నుంచి ఎన్నో సమస్యలను బయటికి తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. 10 ఏళ్లపాటు తనను తాను పరీక్షించుకుని పార్టీ పెట్టినట్లు తెలిపారు. పార్టీ పెట్టినప్పుడు తనతో ఉన్నవారు.. కొన్ని సమస్యలు రాగానే వెళ్లిపోయారని.. ఒక ఐడియాలజీ ఉన్నవారు మాత్రమే ఇప్పటికీ తన వెంట ఉన్నారని తెలిపారు. పార్టీని జాతీయ పార్టీగా మార్చేందుకు.. జనసేన నేతలకు మరింత స్థైర్యం, స్థిరత్వం ఉండాలని పేర్కొన్నారు. పార్టీకి తగిలిన దెబ్బలు.. మరింత రాటుదేల్చాయని.. ఎన్ని కష్టాలు వచ్చినా నిలబడ్డాం కాబట్టే ఇప్పుడు ప్రజలకు మేలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీరమహిళల సేవలను పవన్ గుర్తు చేసుకున్నారు. పార్టీని ఏ సిద్ధాంతాలు, నిబద్ధతతో పెట్టామో ఇప్పటికే అలాగే ఉన్నట్లు చెప్పుకొచ్చారు.జనసేన పార్టీని మరింత ఉన్నతస్థితికి తీసుకువెళ్లేందుకు దసరా పండగ తర్వాత త్రిశూల కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జనసేన కార్యకర్తల గుర్తింపు.. నాయకత్వం, భద్రత కోసం ఈ త్రిశూల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీలోని క్రియాశీల సభ్యుడినిపార్టీ సెంట్రల్ కమిటీ నేతలతో అనుసంధానమయ్యేలా కమిటీ వేస్తామని చెప్పారు. రాజకీయాలంటే.. బిజినెస్, డబ్బు సంపాదిన కాదని పవన్ కళ్యాణ్ అన్నారు. జనసేన పార్టీ కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం, స్థిరత్వం రావాలని పవన్ కళ్యాణ్ సూచించారు. అలా ఉన్నప్పుడే ప్రాంతీయ పార్టీగా ఉన్న జనసేన.. జాతీయ పార్టీగా ఎదుగుతుందని వెల్లడించారు. 2019లో తాను పోటీ చేసిన రెండు చోట్లా ఓడిపోయిన తర్వాత.. తాను రాజకీయాల్లో వెనక్కి వెళ్లిపోతానని అందరూ భావించారని పేర్కొన్నారు.ఆ ఒక్క ఓటమితో దశాబ్దకాలం సినిమాలపై దృష్టి సారించలేకపోయానని.. అయినా తట్టుకొని నిలబడ్డామని.. ఆ కారణంగానే ప్రస్తుతం రికార్డు స్థాయి విజయం సాధించి.. అధికారంలోకి రాగలిగామని పవన్ కళ్యాణ్ తెలిపారు. అధికారం చేతిలో ఉన్నప్పటికీ.. కాంట్రాక్టులు తీసుకోలేదన్నారు. జనసేన పార్టీ లక్ష్యం రాష్ట్రం, దేశం అభివృద్ధే అని తేల్చి చెప్పారు. జనసేన నేతలందరికీ ఐడియాలజీతో పాటు వ్యూహాలు కూడా ఉండాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త, అత్తమామల పై కేసు నమోదు...

జీలుగుమిల్లి సెప్టెంబర్ 2 (శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని రాచన్న గూడెం గ్రామానికి చెందిన దాసరి దీపికను స్వర్ణ వారి గూడెం కు చెందిన దాసరి రత్నకుమార్ కు పెద్దల సమక్షంలో ఇచ్చి వివాహం చేసియున్నారు ఈ వివాహ సమయంలో రత్నకుమార్ కు 3 లక్షల కట్నం. లక్ష రూపాయల సారే ఇచ్చి పంపించినారు సదరు ముద్దాయి విపరీతమైన మద్యమునకు అలవాటు అయి తరచూ వేధిస్తున్నాడు. దీపిక అత్తమామలుమా అబ్బాయికితగినదానివికాదనిఅదనపుకట్నం తీసుకురావాలని తరచూ వేధిస్తున్నారని దాసరి దీపిక స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఆమె పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు..

# 7న గ్రహణం...ఆలయాల మూసివేత

తిరుమల, సెప్టెంబర్ 2, ఈ నెలలో రెండవ చివరి చంద్ర గ్రహణం ఏర్పడనుంది. ఈ గ్రహణం భారత దేశంలో కనిపించనున్న సంగతి తెలిసిందే. దీంతో గ్రహణ సూతక కాలం ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల కోసం ఒక కీలక ప్రకటన చేసింది. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సెప్టెంబర్ 7, 2025న చంద్రగ్రహణం కారణంగా మూసివేయబడుతుందని టీటీడీ ప్రకటించింది. ఆలయ పరిపాలన ప్రకారం సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 3:30 గంటలకు శ్రీవారి ఆలయం మూసివేయనున్నారు. చంద్ర గ్రహణం వీడి ఆలయాన్ని సంప్రదాయం ప్రకారం శుద్ధి కర్మలను చేసిన తర్వాత సెప్టెంబర్ 8, 2025న తెల్లవారుజామున 3:00 గంటలకు తిరిగి తెరవనున్నట్లు ప్రకటించారు.హిందూ సంప్రదాయాల ప్రకారం సూర్య, చంద్ర గ్రహణాల సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు మూసివేస్తారు. ఎందుకంటే గ్రహణ సమయం పూజలు నిర్వహించడానికి అశుభకరమైనదిగా భావిస్తారు. భారతదేశంలోని పవిత్ర ఆధ్యాత్మిక క్షేత్రంలో ఒకటైన తిరుమల తిరుపతి ఆలయం ఈ ఆచారాన్ని ఖచ్చితంగా పాటిస్తుంది. ఈ కాలంలో ఆలయంలో శ్రీవారి దర్శనం, అన్ని రకాల సేవలు నిలిపివేయబడతాయి. చంద్రగ్రహణం ముగిసిన తర్వాత? ఆలయ పూజారులు



పుణ్యాహవచనం (శుభ్రపరిచే ఆచారాలు), ఇతర వేద ఆచారాలను నిర్వహించి భక్తుల కోసం ఆలయాన్ని తిరిగి తెరుస్తారు. గ్రహణం తర్వాత శుద్ధి కర్మలు పూర్తయిన వెంటనే ఆలయంలో అన్ని సాధారణ సేవలు, దర్శనాలు తిరిగి ప్రారంభమవుతాయి.తిరుమల ఆలయం ముసి వేయనున్న నేపథ్యంలో ఈ సమయంలో శ్రీవారి దర్శనం కోసం ఏర్పాటు చేసుకున్న వేలాది మంది భక్తులపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. సవరించిన సమయాలకు అనుగుణంగా యాత్రికులు తమ దర్శనాలను తిరిగి షెడ్యూల్ చేసుకోవాలని, అందుకోసం అధికారిక వెబ్ ని సందర్శించి ఆలయ దర్శన సమయం గురించి సమాచారం తెలుసుకోవాలని అధికారులు కోరారు. సెప్టెంబర్ 8 తెల్లవారుజామున భారీ సంఖ్యలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్న టీటీడీ సిబ్బంది అందుకు అనుగుణంగా ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు సిద్ధం అవుతుందని ఆలయ అధికారులు చెప్పారు,తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం ప్రపంచంలోనే అత్యధికంగా భక్తులు సందర్శించే పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ఉంది. ప్రతి నెలా లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. గ్రహణ సమయంలో తాత్కాలికంగా ఆలయం మూసివేయడం వలన అసౌకర్యం కలిగినప్పటికీ ఆలయ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడటానికి ఈ చర్యలు చాలా కీలకమని అధికారులు చెబుతున్నారు. సెప్టెంబర్ 7 వ తేదీ 2025 చంద్రగ్రహణం భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో కనిపిస్తుంది. దేశవ్యాప్తంగా అనేక ఇతర దేవాలయాలు కూడా గ్రహణ సమయంలో ఆలయాలను మూసివేస్తారు.

## తెలంగాణ భాషా, యాస కాపాడుకోవాలి

### ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు
### ఆర్.వై.భరత్ కాంత్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (శ్రీచక్ర): తెలంగాణ భాషా, సంస్కృతి, సంప్రాదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని శాతావాహన నగర్ కాలనీ యూత్ అసోసియేషన్ సలహాదారుడు ఆర్.వై.భరత్ కాంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని శాతవాహన నగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చిన్నారులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పద్య, గేయాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబిరిచిన వారికి గౌరవ అతిథి మార్తినేని వెంకటేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర ఆడిట్ శాఖ సంచాలకులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీలలో 93 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్తినేని మాట్లాడుతూ కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్నీ చేపట్టినందుకు నేను మిమ్మల్ని అభినందిస్తున్నాను. భవిష్యత్తులో తెలంగాణ భాష, సంస్కృతిని ఆదరించాలి. తెలుగు భాష గౌరవింపబడే లాగున మనమందరం కృషి చేయాలి అన్నారు. మారుతున్న జీవనంలో చిన్నారులు, యువత, మన భాష సంస్కృతి, సంప్రాదాయాలు కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చిన్నప్పటి నుంచే తెలుగు భాష ను వ్యవహారిక భాషగా అలావాటు చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమం చేయడానికి శాతావాహన నగర్ యువజన సంఘం ముందుకు రావాడం చాలా ఆనందదాయకంగా ఉంది. వీరిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుండే తమ లక్ష్యం ఏర్పరుచుకోవాలని పోటీలలో పాల్గొన్న వారికి ఆయన సూచించారు



## సమాచార శాఖ విశ్రాంత అధికారి షణ్ముఖేశ్వరరావు కుమార్తె బ్రెయిన్ డెడ్



గుంటూరు, సెప్టెంబర్ 2 (శ్రీచక్ర): సమాచార పౌర సంబంధాల శాఖ గుంటూరు జిల్లా విశ్రాంత అధికారి ఉప్పలపాడు షణ్ముఖేశ్వరరావు కుమార్తె పి శ్రీదేవి మంగళవారం నగరంలోని రమేష్ హాస్పటల్లో బ్రెయిన్ డెడ్ తో మృతి చెందారు. శ్రీదేవి గత నాలుగు రోజులుగా కోమాలో ఉన్నారు. భర్తతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.సమాచారం తెలుసుకున్న సీనియర్ జర్నలిస్ట్ నిమ్మ రాజు చలపతిరావు ఆదివారం కుటుంబ సభ్యులను కలిసి వివరాలను అడిగి తెలుసుకోవడమే కాకుండా ఆసుపత్రి ఉన్నతాధికారులతో పాటు పిఆర్ఓ రాజశేఖర్ మాట్లాడారు. శ్రీదేవి తన భర్త మల్లేశ్వరావుతో కలిసి హైదరాబాదులో శ్రీ శ్రీదేవి ఎంటర్ప్రైజెస్ పేరిట బార్ కోడింగ్ లేబుల్ తయారు చేసే కంపెనీని నిర్వహిస్తున్నారు. దుగ్గిరాల మండలం కంఠం రాజు కోడూరు గ్రామంలో బుధవారం శ్రీదేవి అంత్యక్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించనున్నారు

# స్పోర్ట్స్ న్యూస్

## భారత్‌తో వన్డే సిరీస్‌కు పాట్ కమ్మిన్స్ దూరం..! ప్రకటించిన క్రికెట్ ఆస్ట్రేలియా..!

భారత్, న్యూజిలాండ్‌తో జరగనున్న పరిమిత ఓవర్ల సిరీస్‌లో పాట్ కమ్మిన్స్ అందుబాటులో ఉండడం లేదని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. రాబోయే యాషెస్ సిరీస్‌కు సిద్ధయ్యేందుకు పూర్తి ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాడని బోర్డు ఒక ప్రకటనలో పేర్కొంది. భారత్, న్యూజిలాండ్‌తో జరుగనున్న పరిమిత ఓవర్ల సిరీస్‌కు కమ్మిన్స్‌ను జట్టులోకి తీసుకోవడం లేదని.. ప్రస్తుతం రిహాబిలిటేషన్ ప్రణాళికపై దృష్టి సారిస్తాడని పేర్కొంది. కీలక సిరీస్‌లకు కమ్మిన్స్ దూరం కావడం ఆస్ట్రేలియాకు ఎదురుదెబ్బ కావొచ్చు. ఇటీవల స్కాన్‌లో నడుము దిగువ భాగంలో బోన్స్‌లో ఒత్తిడి ఉన్నట్లుగా



గుర్తించారు.వన్డేలు, టీ20లో శారీరక శ్రమ ఇప్పటికే విపరీతంగా పెరగడంతో గాయం మరింత ఆందోళన కలిగిస్తున్నది. వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లకు క్రికెట్ ఆస్ట్రేలియా రెగ్యులర్ కెప్టెన్‌కు ఇప్పటికే విశ్రాంతి ఇచ్చింది. గత టెస్ట్ సిరీస్ సమయంలో వెన్నునొప్పి ఉండగా.. తీవ్రత పెరిగింది. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది నవంబర్‌లో యాషెస్ సిరీస్ జరుగనున్నది. నవంబర్ 21న పెర్త్‌లో మొదలుకానున్నది. కమిన్స్ సన్నద్ధతపై బోర్డు ఆశాజనకంగా ఉంది. తొలి టెస్ట్ వరకు కోలుకుంటాడని భావిస్తుంది. అయితే, అప్పటి వరకు సన్నద్ధమవుతాడా? లేదా? అన్నది స్పష్టంగా లేదని సెలక్షన్ కమిటీ చీఫ్ జార్జ్ బెయిలీ తెలిపారు. కమిన్స్ లేకపోవడంతో మిచెల్ మార్ష్ భారత్‌తో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్‌కు కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. అదే సమయంలో ఫాస్ట్ బౌలింగ్ భారాన్ని బెన్ ద్వార్షుయిస్, జోష్ హాజిల్‌వుడ్, సీన్ అబాట్ మోయనున్నారు. భారత్, న్యూజిలాండ్ వంటి బలమైన ప్రత్యర్థులపై ఆస్ట్రేలియా జోరు కొనసాగించే బాధ్యత వీరిపైనే ఉన్నది.ఆస్ట్రేలియా స్టార్ బౌలర్ మిచెల్ స్టార్క్ మంగళవారం టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించారు. అయితే, భారత్‌తో జరిగే మూడు మ్యాచుల వన్డే సిరీస్‌లో ఆడే అవకాశాలున్నది. కమ్మిన్స్ లేకపోవడం టీమిండియాకు ఊరట కలుగనున్నది. ఎందుకంటే ఈ సిరీస్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ మళ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో కనిపించనున్నారు. కీలమైన ఫాస్ట్ బౌలర్, రెగ్యులర్ కెప్టెన్ లేకపోవడంతో భారత జట్టులో మనోధైర్యం పెంచుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. యాషెస్‌కు ముందు ఆస్ట్రేలియా కమ్మిన్స్ విషయంలో ఎలాంటి రిస్క్ తీసుకోకూడదని మాజీలు సూచిస్తున్నారు. అందుకే భారత్, న్యూజిలాండ్‌తో సిరీస్‌లకు దూరంగా ఉంచినట్లుగా భావిస్తున్నారు.

## హుక్కా తాగలేదని జట్టు నుంచి తప్పించాడు.. ధోనీపై ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు!

టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ సంచలన ఆరోపణలు చేశాడు. హుక్కా తాగలేదనే కారణంతోనే ధోనీ తనను జట్టు నుంచి తప్పించాడని పేర్కొన్నాడు. ధోనీ పేరును ప్రస్తావించకుండా పరోక్ష వ్యాఖ్యలు చేశాడు. సీనియర్ స్పోర్ట్స్ జర్నలిస్ట్ విక్రాంత్ గుప్తాతో తాజాగా జరిగిన సంభాషణలో ఇర్ఫాన్ పఠాన్ ఈ వ్యాఖ్యలు చేశాడు. మెరుగైన ప్రదర్శన చేసిన తర్వాత కూడా తనను జట్టు నుంచి తప్పించారని గుర్తు చేసుకున్నాడు. ఇందుకు మైదానం బయట జరిగిన విషయాలే కారణమని చెప్పాడు. 2008లో ఆస్ట్రేలియాతో సిరీస్‌లో తాను బాగా బౌలింగ్ చేయలేదని ధోనీ మీడియాతో చెప్పిన ఘటనను పఠాన్ గుర్తు చేసుకున్నాడు.'2008లో ఆస్ట్రేలియా పర్యటనలో నేను బౌలింగ్ బాగా చేయలేదని ధోనీ మీడియాతో అన్నారు. ఈ విషయంపై నేను ధోనీని అడిగాను.



ఆ సిరీస్ మొత్తం నేను బాగానే బౌలింగ్ చేశాను. కొన్నిసార్లు మీడియాలో ఆటగాళ్ల మాటలు వక్రీకరిస్తారు. దాంతోనే క్లారిటీ కోసం ధోనీని వివరణ కోరాను. అందుకు అతను అలా అనలేదని, ప్రణాళికల ప్రకారమే జట్టు ముందుకు సాగుతోందని బదులిచ్చాడు. అలాంటి సమాధానం వచ్చిన తర్వాత ఏ ఆటగాడైనా తన ప్రదర్శనపై మాత్రమే ఫోకస్ పెడుతాడు. ఆ తర్వాత కూడా పదే పదే వివరణలు అడిగితే ఆత్మగౌరవాన్ని తగ్గించుకున్నట్లు అవుతుంది.ఎవరి గదిలోనో హుక్కా ఏర్పాటు చేయడం, దాని గురించి మాట్లాడటం నాకు అలవాటు లేదు. ఈ విషయం అందరికీ తెలుసు. కొన్నిసార్లు దాని గురించి మాట్లాడకపోవడమే మంచిది. ఒక క్రికెటర్ పని మైదానంలో బాగా ఆడటం మాత్రమే. నేను దానిపైనే దృష్టి పెట్టేవాడిని.'అని పఠాన్ చెప్పుకొచ్చాడు. హుక్కా విషయంలో ధోనీ పేరును ప్రస్తావించకపోయినప్పటికీ అతన్ని ఉద్దేశించే పఠాన్ ఈ వ్యాఖ్యలు చేశాడనే విషయం అర్థమవుతుంది. గతేడాది ధోనీ హుక్కా తాగుతున్న ఓ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. అంతేకాకుండా జార్జ్ బెయిలీ కూడా ఓ ఇంటర్వ్యూలో ధోనీ అప్పుడప్పుడు సహచర ఆటగాళ్లతో హుక్కా తాగుతారని తెలిపారు. ఈ క్రమంలోనే ధోనీతో కలిసి హుక్కా తాగే ఆటగాళ్లకే భారత జట్టులో చోటు ఇచ్చేవాడనే ప్రచారం జోరందుకుంది.

## టాలెంట్‌ను చూసి కాదు.. మార్కెటింగ్ కోసమే గిల్‌ను ఎంపిక చేశారు: రాబిన్ ఊతప్ప

భారత సెలెక్టర్లపై టీమిండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప విమర్శలు గుప్పించాడు. ఆసియా కప్ 2025 కోసం ఎంపిక చేసిన భారత జట్టులోకి శుభ్‌మన్ గిల్‌ను తీసుకోవడాన్ని ఊతప్ప తప్పుబట్టాడు. ప్రతిభను చూడకుండా మార్కెటింగ్ కోసమే శుభ్‌మన్ గిల్‌ను జట్టులోకి తీసుకున్నారని సంచలన వ్యాఖ్యలు చేశాడు. సెప్టెంబర్ 9 నుంచి యూఈఏ వేదికగా టీ20 ఫార్మాట్‌లో జరిగే ఆసియా కప్ 2025 కోసం భారత సెలెక్టర్లు 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించారు.భారత టీ20 జట్టులోకి ఏడాది తర్వాత శుభ్‌మన్ గిల్ రీఎంట్రీ ఇచ్చాడు. ఇంగ్లండ్ గడ్డపై కెప్టెన్‌గా గిల్ సత్తా చాటడంతో పాటు ఐపీఎల్‌లోనూ రాణించడంతో అతనికి అవకాశం దక్కింది. అదే సమయంలో సూపర్ ఫామ్‌లో ఉన్న శ్రేయస్ అయ్యర్‌ను సెలెక్టర్లు విస్మరించారు. అంతేకాకుండా శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. దాంతో జట్టు ఎంపికపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. టెస్ట్ ఫార్మాట్ ప్రదర్శనను పరిగణలోకి తీసుకోని టీ20ల్లోకి ఎలా ఎంపిక చేస్తారనే ప్రశ్నలు వచ్చాయి.తాజాగా ఈ వ్యవహారంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా స్పందించిన రాబిన్ ఊతప్ప సంచలన వ్యాఖ్యలు చేశాడు. 'శుభ్‌మన్ గిల్‌ను టీ20 ఫార్మాట్‌కు ఎంపిక చేసి భారత సెలెక్టర్లు కొత్త సమస్యను సృష్టించుకున్నారు. భారత క్రికెట్‌లో ప్రతి తరంలోనూ కొంతమంది సూపర్‌స్టార్లు ఉన్నారు. భారత క్రికెట్ శ్రేయస్సు కోసం వారు ప్రత్యేక ఆటగాళ్లకు మద్దతు ఇస్తూ ఉంటారు. ఈ సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోందని నేను భావిస్తున్నా. మార్కెటింగ్, వాణిజ్యపరమైన అంశాలు కూడా ముఖ్యమనవే. అందుకే శుభ్‌మన్ గిల్‌ను జట్టులోకి తీసుకున్నారు. ఆటను ముందుకు నడిపించడానికి కొంతమంది సూపర్‌స్టార్లు అవసరం. శుభ్‌మన్ గిల్ కూడా వారిలో ఒకడు అవుతాడు.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో శుభ్‌మన్ గిల్ 15 మ్యాచ్‌ల్లో 650 పరుగులతో సత్తా చాటాడు. ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో నాలుగో స్థానంలో నిలిచాడు. ఆసియా కప్ 2025లో శుభ్‌మన్ గిల్ ఓపెనర్‌గా లేదా.. ఫస్ట్ డౌన్‌లో బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది.



## అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన పాక్ బ్యాటర్ అసిఫ్ అలీ

ఇస్లామాబాద్: పాకిస్థాన్ బ్యాటర్ ఆసిఫ్ అలీ అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. 33 ఏళ్ల ఆ క్రికెటర్ పాకిస్థాన్ తరపున 58 టీ20 మ్యాచ్‌లు, 21 వన్డేలు ఆడాడు. రెండు ఫార్మాట్లలో కలిపి 959 రన్స్ చేశాడు. దీంట్లో మూడు సెంచరీలు ఉన్నాయి. చివరి సారి అతను 2023 ఆసియా గేమ్స్‌లో జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2022, 2021 పాక్ టీ20 వరల్డ్‌కప్ జట్టులో అతను ఆడాడు. పాకిస్థాన్ జెర్సీ



ధరించడం గొప్ప గౌరవంగా భావిస్తానని, దేశం తరపున ఆడడం గర్వంగా ఫీలవుతున్నట్లు తన సోషల్ మీడియా పోస్టులో తెలిపారు.2018 ఏప్రిల్‌లో వెస్టిండీస్ తో జరిగిన టీ20లో అరంగేట్రం చేశాడు. ఆ ఏడాది పాక్ లీగ్ క్రికెట్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టు టైటిల్ గెలుచుకున్నది. ఫైనల్లో చేజింగ్ చేస్తూ ఓ దశలో వరుసగా హ్యాట్రిక్ సిక్సర్లు కొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు. దీంతో అతన్న వన్డే జట్టులోకి తీసుకున్నారు. దేశవాలీతో పాటు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న లీగ్ క్రికెట్‌లో ఆడనున్నట్లు అసిఫ్ అలీ పేర్కొన్నాడు.


## 8 బంతుల్లో 7 సిక్సర్లు కొట్టిన కీరన్ పోలార్డ్..



ట్రినిడాడ్: వెస్టిండీస్ మాజీ ప్లేయర్ కీరన్ పోలార్డ్ భారీ సిక్సర్లతో చెలరేగిపోయాడు. కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో అతను ట్రింబాగో నైట్ రైడర్స్ తరపున ఆడాడు. పాట్రియాట్స్ జట్టుతో సెయింట్ కిట్స్‌లో జరిగిన మ్యాచ్‌లో అతను 29 బంతుల్లో 65 రన్స్ చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 8 సిక్సర్లు, రెండు ఫోర్లు ఉన్నాయి. అయితే 38 ఏళ్ల ఆ క్రికెటర్.. వరుసగా 8 బంతుల్లో ఏడు సిక్సర్లు కొట్టాడు. నవియన్ బిడైసీ, వకార్ సలామ్‌ఖేల్ బౌలింగ్‌లో అతను నాలుగేసి సిక్సర్లు కొట్టారు. నాలుగో వికెట్‌కు పూరన్‌తో కలిసి 90 రన్స్ జోడించాడు.బిడైసీ వేసిన 15వ ఓవర్‌లో చివరి నాలుగు బంతుల్లో వరుసగా మూడు సిక్సర్లు బాదాడు. ఆ తర్వాత ఓవర్‌లో సలామ్‌ఖేల్ బౌలింగ్‌లో వరుసగా నాలుగు సిక్సర్లు కొట్టాడు పోలార్డ్. టీ20ల్లో 14 వేల రన్స్ చేసిన రెండో విండీస్ బ్యాటర్‌గా పోలార్డ్ రికార్డ్ క్రియేట్ చేశాడు. గతంలో క్రిస్ గేల్ ఆ రికార్డు అందుకున్నాడు. టీ20 క్రికెట్‌లో క్రిస్ గేల్ 1056 సిక్సర్లు కొట్టగా, పోలార్డ్ 950 సిక్సర్లు బాదాడు.ఈ మ్యాచ్‌లో పోలార్డ్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. నైట్ రైడర్స్ జట్టుకు బాలీవుడ్ హీరో షారూక్ ఖాన్ ఓనర్‌గా ఉన్నాడు. 180 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన పాట్రియాట్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 167 రన్స్ మాత్రమే చేసింది. దీంతో 12 రన్స్ తేడాతో పోలార్డ్ జట్టు నెగ్గింది.

## మా హృదయం ముక్కలైంది.. మీరంతా త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాం..!

అఫ్గనిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. వందలాది మందిని పొట్టనబెట్టుకున్న ఈ ప్రకృతి విలయంపై ఐపీఎల్ ఫ్రాంచైజీ విచారం వ్యక్తం చేసింది. విపత్తు వేళ కుటుంబ సభ్యులను, ఆత్మీయులను కోల్పోయిన వాళ్లకు సానుభూతి తెలియజేసింది. ఈ భూకంపం వార్త విని తమ హృదయం ముక్కలైందని.. ఈ కష్ట సమయంలో తామ అఫ్గనిస్థాన్ ప్రజల గురించి ప్రార్థిస్తామని చెన్నై సూపర్ కింగ్స్ తమ పోస్ట్‌లో రాసుకొచ్చింది.అఫ్గనిస్థాన్‌లోని నంగర్హార్, కునార్ ప్రాంతంలో ఉన్న జలాల్‌బాద్ కేంద్రంగా రాత్రి 11:47 సమయంలో భూకంపం ఏర్పాడింది. రిక్టర్ స్కేలుపై 6.0 తీవ్రతగా నమోదైన ఈ భూకంపం భారీగా ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చింది. అఫ్గన్‌లో ఇంతటి విషాదం





నెలకొన్న వేళ చెన్నై సూపర్ కింగ్స్ ఆ దేశ ప్రజలకు మద్దతుగా ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. 'అఫ్గనిస్థాన్‌లో సోదరులు, సోదరీమణులారా.. మీ భూభాగంపై వచ్చిన భూకంపం గురించి తెలిసి మా హృదయం ముక్కలైంది.ఈ కష్టకాలంలో మానసిక నిబ్బరం, ఆశతో మీరంతా కోలుకోవాలని ఆశిస్తున్నాం. ప్రకృతి విలయానికి అల్లాడిపోయిన అఫ్గన్ ప్రజల గురించి దేవుడిని ప్రార్థిస్తాం' అని సీఎస్కే భూకంప తీవ్రతకు అద్దం పట్టే ఫొటో పోస్ట్‌లో వెల్లడించింది. ఐపీఎల్‌లో పలువురు అఫ్గన్ క్రికెటర్లు సీఎస్కే తరపున ఆడారు. ప్రస్తుతం చెన్నై స్క్వాడ్‌లో యువ స్పిన్నర్ నూర్ అహ్మద్ ఉన్నాడు.ముక్కోణపు సిరీస్ సందర్భంగా అఫ్గనిస్తాన్, యూఏఈ క్రికెటర్లు భూకంప బాధితుల కోసం మైదానంలో మౌనం పాటించారు. అంతేకాదు తమ మ్యాచ్ ఫీజుతో పాటు విరాళంగా వచ్చిన సొమ్మును కునార్ రాష్ట్రంలో నష్టపోయిన కుటుంబాలకు అందిస్తామని అఫ్గన్ ఆటగాళ్లు తెలిపారు.

## యూట్యూబ్‌లోకి కుల్దీప్ ఎంట్రీ.. వేరే రూట్‌లో వెళ్తున్నాడు..

ఈ మధ్యకాలంలో సెలబ్రిటీలు యూట్యూబ్‌లో ఛానెళ్లు పెట్టి.. వీడియోలతో అభిమానులను ఎంటర్‌టైన్ చేస్తున్నారు. ఇందుకు క్రికెటర్లు కూడా అతీతం కాదు. పలువురు క్రికెటర్లు యూట్యూబ్ ఛానెళ్లు క్రియేట్ చేసుకొని.. క్రికెట్ గురించి విశ్లేషిస్తున్నారు. మహ్మద్ షమీ, రవిచంద్రన్ అశ్విన్, హర్భజన్ సింగ్, ఇర్ఫాన్ పఠాన్ తదితరులు యూట్యూబ్‌లో చాలా యాక్టివ్ ఉంటారు. తాజాగా ఈ లిస్ట్‌లో స్పిన్ సంచలనం కుల్దీప్ యాదవ్ కూడా చేరాడు. అయితే కుల్దీప్ మాత్రం తన ఛానెల్‌లో క్రికెట్ గురించి కాకుండా ఫుట్ బాల్ గురించి విశ్లేషిస్తున్నాడు.కొత్తగా ఛానల్ క్రియేట్ చేసిన కుల్దీప్ ఇప్పటివరకూ రెండు వీడియోలు అప్‌లోడ్ చేశాడు. 'క్రికెట్ ఈజ్ మై గేమ్, వైల్ ఫుట్‌బాల్ ఈ మై ఫేవరేట్' అని తన డిస్క్రిప్షన్‌లో రాసుకొచ్చాడు. 'మై ఫస్ట్ ఫుట్ బాల్ రివ్యూ' అంటూ 4.07 నిమిషాలతో తొలి వీడియోని అప్‌లోడ్ చేశాడు.



తాజాగా 'ఫుల్ టూ ఫుట్ బాల్' అంటూ 9.35 నిమిషాల వీడియోని రిలీజ్ చేశాడు కుల్దీప్. ప్రస్తుతానికి అతడి ఛానల్‌కు 6 వేలకుపైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఇక క్రికెట్ విషయానికొస్తే.. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌కి కుల్దీప్ ఎంపికైనా.. ఒక మ్యాచ్‌లో కూడా ఆడలేదు. త్వరలో జరగనున్న ఆసియాకప్ కోసం ప్రకటించిన జట్టుకు కూడా అతను సెలెక్ట్ అయ్యాడు. మరి ఆసియాకప్‌లో కుల్దీప్ ఎలా రాణిస్తాడో చూడాలి.


# దోమలకు ఇష్టమైన బ్లడ్ గ్రూప్ ఏది? ఎవరిని ఎక్కువగా కుడతాయి?



దోమలు ఎవరిని ఎక్కువగా కుడతాయి అనే ప్రశ్న చాలా మందికి ఉంటుంది. ప్రత్యేకించి వేసవి, వర్షా కాలంలో ఈ ప్రశ్న మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. అసలు దోమలు ఎందుకు కుడతాయి? ఏ రకమైన వ్యక్తులను ఎక్కువగా ఆకర్షిస్తాయి? అనే ప్రశ్నలకు సమాధానాలు వెతకడం ఆసక్తికరంగా ఉంటుంది. దోమల కాటు వల్ల మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వ్యాపిస్తాయి. కాబట్టి దోమల నుండి రక్షించుకోవడం చాలా ముఖ్యం దోమలు ఎందుకు కుడతాయి? దోమలు మన రక్తాన్ని తాగి జీవిస్తాయి. అవి మన శరీరంలోని కార్బన్ డయాక్సైడ్ వాసనను గ్రహించి మన వైపు ఆకర్షితమవుతాయి. అంతేకాకుండా మన శరీర ఉష్ణోగ్రత, చర్మం మీద ఉండే లాక్టిక్ యాసిడ్, మరియు విడుదలయ్యే కొన్ని రకాల రసాయన పదార్థాల వల్ల కూడా దోమలు ఆకర్షితమవుతాయి. ఒశ్రీబనీ సూర్య సేనలో ఆ ఇద్దరూ ఔట్ – వారికి ఛాన్స్, తుది జట్టు..!! దోమలకు ఇష్టమైన బ్లడ్ గ్రూప్ ఏది?ాలా మందికి దోమలు ఒక రకమైన బ్లడ్ గ్రూప్ వారిని ఎక్కువగా కుడతాయి అని భావిస్తారు. అయితే ఈ విషయంపై పరిశోధకుల అభిప్రాయాలు విభిన్నంగా ఉన్నాయి. కొంతమంది పరిశోధకులు ా బ్లడ్ గ్రూప్ ఉన్న వ్యక్తులను దోమలు ఎక్కువగా కుడతాయని చెప్పగా, మరికొందరు ః బ్లడ్ గ్రూప్ ఉన్న వ్యక్తులను దోమలు తక్కువగా కుడతాయని చెబుతున్నారు. “చికెన్‌లో ఈ నాలుగు పార్ట్స్ అస్సలు తినొద్దు.. తిన్నారో అంతే సంగతి!” దోమలు ఎవరిని ఎక్కువగా కుడతాయి? శారీరకంగా చురుకుగా ఉండే వ్యక్తులు ఎక్కువ కార్బన్ డయాక్సైడ్‌ను వెలువరిస్తారు కాబట్టి వారిని దోమలు ఎక్కువగా ఆకర్షిస్తాయి. గర్భిణీ స్త్రీల శరీర ఉష్ణోగ్రత కొంచెం ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా వారు ఎక్కువగా కార్బన్ డయాక్సైడ్‌ను వెలువరిస్తారు కాబట్టి వారిని దోమలు ఎక్కువగా ఆకర్షిస్తాయి. వ్యాయామం చేసిన తర్వాత శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది మరియు ఎక్కువ కార్బన్ డయాక్సైడ్ వెలువడుతుంది. అందుకే వ్యాయామం చేసిన వ్యక్తులను దోమలు ఎక్కువగా కుడతాయి. మన లాలాజలంలో ఉండే కొన్ని రకాల పదార్థాలు దోమలను ఆకర్షిస్తాయి. చర్మం మీద ఉండే కొన్ని రకాల బ్యాక్టీరియా దోమలను ఆకర్షిస్తాయి. పోలవరంపై కేంద్రం సంచలన ప్రకటన। 5 దోమల కాటు నుండి ఎలా రక్షించుకోవాలి? జనీబీ “టాబ్లెట్లు వేసుకుంటున్నారా? ఈ ఒక్క పనిమాత్రం చేయొద్దు” దోమల నివారణ మందులు చర్మం మీద లేదా దుస్తులపై పూసుకోవడం వల్ల దోమల నుండి రక్షణ పొందవచ్చు. దోమల నిరోధక ద్రవ్యాలు ఉన్న దుస్తులు ధరించడం మంచిది. ఇంటిలో జాళీ ప్రదేశాలను వాడటం ద్వారా దోమలను నివారించవచ్చు. వేసవి, వర్షా కాలంలో వీలైనంత వరకు ఇంట్లోనే ఉండండి. సాయంత్రం వేళల్లో బయటకు వెళ్లేటప్పుడు దీర్ఘచీర దుస్తులు ధరించండి. శరీరంలో ఎక్కడైనా దోమ కుట్టినట్లు అనిపిస్తే వెంటనే దానిని గోరుతో గీయకూడదు. దోమల కాటు వల్ల మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వ్యాపిస్తాయి. కాబట్టి దోమల నుండి రక్షించుకోవడం చాలా ముఖ్యం. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే వైద్యుడిని సంప్రదించండి.

# చికెన్‌లో ఈ నాలుగు పార్ట్స్ అస్సలు తినొద్దు.. తిన్నారో అంతే సంగతి!

చికెన్ అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ప్రోటీన్-రిచ్ ఫుడ్. ఇది కండరాల నిర్మాణం , మరమ్మత్తుకు, బరువు నిర్వహణకు సహాయపడుతుంది. ఎముకలను బలపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కొలెస్ట్రాల్ కలిగి ఉంటుంది, ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే, చికెన్‌లో కొన్ని భాగాలు తింటే వాటిలో ఉండే హానికరమైన పదార్థాలు మన శరీరంలోకి చేరి అనారోగ్య సమస్యలను కలిగిస్తాయి. కనుక వాటిని తినకపోవడమే మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. చికెన్ మెడ: చాలామంది కోడి మెడ భాగాన్ని ఇష్టంగా తింటారు. ఎందుకంటే దీనికి రుచి ఎక్కువగా ఉంటుంది. అయితే ఈ భాగంలో కోడి శోషరస వ్యవస్థ ఉంటుంది. ఇది శరీరంలోని వ్యర్థాలు, బ్యాక్టీరియాలను బయటకు పంపుతుంది. ఈ భాగంలో విషతుల్య పదార్థాలు కోడి శరీరంలో చేరే ప్రమాదం ఉంది. ఈ భాగాన్ని తింటే, వాటిలో ఉండే హానికరమైన పదార్థాలు మన శరీరంలోకి చేరి అనారోగ్య సమస్యలను కలిగిస్తాయి. అందుకే కోడి మెడను తినకూడదు. ఇ మోడీకి ట్రంప్ తాజా ఆఫర్..! సై అంటే మీ వాళ్ల జోలికి రాం..? చికెన్ తోక: చికెన్ తోకలో హానికరమైన బ్యాక్టీరియాలు, క్రిములు ఉంటాయి. ఇవి ఎంత ఉడికించినా నశించవు. ఈ క్రిములు మన శరీరంలోకి చేరి కొత్త ఆరోగ్య సమస్యలు తెస్తాయి. కాబట్టి ఈ భాగాన్ని తినకుండా ఉండటమే మంచిది. చికెన్ ఊపిరితిత్తులు: కోడిని కోసినప్పుడు ఊపిరితిత్తులను సాధారణంగా పడేస్తుంటారు. కానీ కొంతమంది వాటిని ఇష్టంగా తింటారు. నిపుణులు మాత్రం ఇవే చాలా ప్రమాదకరమని చెబుతున్నారు. ఎందుకంటే, వీటిలో అత్యంత హానికారకమైన క్రిములు ఉంటాయట. వీటిని తినడం వలన ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. అందుకే, వాటిని తినకుండా ఉండటమే మంచిది. చికెన్ చర్మం: చికెన్ చర్మంలో కొవ్వు ఎక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హాని చేస్తుంది. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు చికెన్ చర్మానికి దూరంగా ఉండాలి.



# బ్యాడ్ కొలెస్ట్రాల్ డేంజర్ బెల్స్ మోగిస్తుందని చెప్పే ప్రమాదకర లక్షణాలివే!

చెడు ఆహారపు అలవాట్లు, చెడు జీవన శైలి కారణంగా మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తయారవుతుంది. రక్తనాళాలలో పేరుకుపోయే చెడు కొలెస్ట్రాల్ ను పట్టించుకోకపోతే బ్లాకేజ్ ముప్పు పెరుగుతుంది. మన గుండె ఆరోగ్యం దెబ్బతింటుంది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. కొలెస్ట్రాల్ ప్రమాదకర లక్షణాలు మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ఏ మేరకు ఉంది తెలుసుకోవడానికి కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నవారిలో కొన్ని ప్రమాదకర లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలను గమనించినట్లయితే కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నదని నమ్మి కచ్చితంగా వైద్యున్ని సంప్రదించాల్సిందే. ఇక ఆ లక్షణాలు ఏమిటో తెలుసుకుందాం. రఘురామ కేసులో మరో కీలక పరిణామం–హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే..! కొలెస్ట్రాల్ ఎలా ఉంది ఇలా తెలుసుకోవాలి సహజంగా కొలెస్ట్రాల్ గురించి తెలుసుకోవాలని భావించేవారు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలి. 45 సంవత్సరాల వయసు వచ్చేవరకు ప్రతి ఐదేళ్లకోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ఇక ఆ తర్వాత 45 ఏళ్లు దాటాక ప్రతి రెండేళ్లకు వైద్య పరీక్షలు చేయించుకోవాలి. లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్ చేయించుకోవాలి. ఇక ఈ పరీక్షలు



ఏమీ లేకుండానే కొలెస్ట్రాల్ గురించి తెలిపే కొన్ని సంకేతాలు మన శరీరంపైన కూడా కనిపిస్తాయి. కళ్ళపై మచ్చలు ఉన్నాయా? కళ్ళపై పసుపు రంగు మచ్చలు వస్తే శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ అధికంగా ఉన్నట్టు అర్థం. కంటి రెప్ప పై భాగంలో కానీ కింది భాగంలో కానీ పసుపు రంగులో కొవ్వు పేరుకుని మచ్చ కనిపిస్తుంది. ఇక రెండవది కాళ్లలో నొప్పులు కనిపిస్తాయి. తరచూ అదేపనిగా కాలి మడమల్లో తీవ్రమైన నొప్పి కలుగుతుంటే కొలెస్ట్రాల్ అధికంగా ఉందనే అర్థం. అయితే ఈ నొప్పి కాసేపు విశ్రాంతి తీసుకుంటే తగ్గుతుంది. మళ్ళీ వస్తుంది. కొలెస్ట్రాల్ ఉన్నవారిలో ఈ ప్రమాదకర సంకేతాలు ఇక కొలెస్ట్రాల్ విపరీతంగా ఉన్న వారిలో కొంతమంది నడిచేటప్పుడు బ్యాలెన్స్ కోల్పోతారు. తడబడుతున్నట్లుగా నడుస్తారు. ఈ పరిస్థితినీ తేలికగా తీసుకోకూడదని ఇది చాలా ప్రమాదకరమని అంటున్నారు వైద్య నిపుణులు. ఇక కొంతమందిలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే చర్మం పైన పొక్కులు రావడం, దద్దుర్లు వంటివి రావడం జరుగుతూ ఉంటుంది. ముఖ్యంగా ఇవి కీళ్లు, మోకాళ్లు మరియు జాయింట్లలో కనిపిస్తాయి.“రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండే బ్లడ్ గ్రూప్ ఏదో తెలుసా?” ఛాతీలో ఇలా ఉంటుందా ? కళ్ళలో తెల్లని చారలు వస్తున్నాయా? కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారిలో ఛాతిలో నొప్పి విపరీతంగా వస్తుంది. ఒకవేళ అలా వస్తే గుండె సంబంధిత సమస్యగా భావించి వైద్యులను సంప్రదించాలి. ఇంకా బ్యాడ్ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారిలో కనిపించే మరో ప్రమాదకరమైన లక్షణం కళ్ళల్లో తెల్లని చారలు రావడం.. కంటి చుట్టూ లేదా కంట్లో తెలుపు చారలు కనిపిస్తే అది మన శరీరంలోని కొలెస్ట్రాల్ కు అద్దం పడుతుంది. బ్యాడ్ కొలెస్ట్రాల్ ఎక్కువ ఉందని చెప్పే లక్షణాలివే.. జాగ్రత్త ఈ లక్షణాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని కొలెస్ట్రాల్ అధికంగా ఉంటే ఈ పరిస్థితి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. అందుకే బ్యాడ్ కొలెస్ట్రాల్ విషయంలో ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుంటూ కొలెస్ట్రాల్ ని కంట్రోల్ చేసే లాగా మెడిసిన్స్ తీసుకోవడంతో పాటు జీవన శైలిని మార్చుకోవాలి.

# టాబ్లెట్లు వేసుకుంటున్నారా? ఈ ఒక్క పనిమాత్రం చేయొద్దు

ఈ రోజుల్లో టాబ్లెట్లు వేసుకోని వ్యక్తి లేదు అంటే అతిశయోక్తి కాదు. చిన్న తలనొప్పి నుంచి పెద్ద పెద్ద జబ్బుల వరకు దాదాపుగా అందరూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం గుప్పెడు టాబ్లెట్లు వేసుకోవాల్సిందే. మరికొందరైతే చిన్న చిన్న వాటికి కూడా అనవసరంగా టాబ్లెట్లు వేసుకుంటూ అనవసరమైన అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నారు. టాబ్లెట్లు వేసుకునే సమయంలో తీసుకోవాల్సిన పదార్థాలు, తీసుకోకూడని పదార్థాలు ఉన్నాయి. తీసుకోకూడని పదార్థాలు ఏమిటనేది తెలునుకుందాం. తీసుకోకూడనివి ఆల్కహాల్... ఆల్కహాల్ టాబ్లెట్ల ప్రభావానికి ఆటంకం కలిగిస్తుంది మరియు దుష్ప్రభావాల ప్రమాదాన్ని పెంచుతుంది. కొన్ని సందర్భాల్లో, ఇది ప్రాణాంతకం కావచ్చు. ద్రాక్షరసం... గ్రేప్‌ఫ్రూట్ జ్యూస్‌లోని కొన్ని పదార్థాలు కొన్ని రకాల టాబ్లెట్ల పనితీరును ప్రభావితం చేస్తాయి, వాటిని ఎక్కువ లేదా తక్కువ ప్రభావవంతంగా చేస్తాయి. పాలు... పాలు కొన్ని రకాల టాబ్లెట్ల శోషణను తగ్గిస్తాయి, వాటిని తక్కువ ప్రభావవంతంగా చేస్తాయి. కొన్ని ఆహారాలు... కొన్ని ఆహారాలు, ముఖ్యంగా కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కొన్ని రకాల టాబ్లెట్లు శోషణను తగ్గిస్తాయి. ఇతర టాబ్లెట్లు... మీరు తీసుకుంటున్న ఇతర టాబ్లెట్ల గురించి మీ డాక్టర్‌కు చెప్పడం చాలా ముఖ్యం, ఎందుకంటే కొన్ని కలయికలు ప్రమాదకరమైనవి కావచ్చు. మెడిసిన్స్ వేసుకోవడానికి అవసరమైన సలహాలను కచ్చితంగా వైద్యులను అడిగి తెలుసుకోవాలి. మోడీకి ట్రంప్ తాజా ఆఫర్..! సై అంటే మీ వాళ్ల జోలికి రాం..? తీసుకోవాల్సినవి నీరు... టాబ్లెట్లు వేసుకోవడానికి నీరు ఉత్తమమైనది. ఇది టాబ్లెట్లను సులభంగా మింగడానికి, కడుపులో కరగడానికి సహాయపడుతుంది. ఆహారం...




కొన్ని టాబ్లెట్లను ఆహారంతో తీసుకోవాలని డాక్టర్ సిఫార్సు చేస్తారు. ఇది కడుపులో చికాకును నివారించడానికి సహాయపడుతుంది. పానీయాలు... కొన్ని రకాల టాబ్లెట్లను జ్యూస్ లేదా పాలతో తీసుకోవచ్చు. అయితే దీనిపై వైద్యులతో, ఫార్మసిస్టులతో మాట్లాడి నిర్ణయం తీసుకోవాలి. కొన్ని టాబ్లెట్లను ఆహారంతో లేదా తిన్న వెంటనే తీసుకోవాలి. ఇది కడుపులో చికాకును నివారించడానికి, టాబ్లెట్ యొక్క శోషణను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. మరికొన్ని టాబ్లెట్లను ఆహారానికి కనీసం ఒక గంట ముందు లేదా రెండు గంటల తర్వాత తీసుకోవాలి. ఇది టాబ్లెట్ యొక్క శోషణను పెంచడానికి సహాయపడుతుంది.

# పంచదారకు బదులుగా బెల్లం తీసుకుంటున్నారా? ఇది తెలుసుకోండి

ప్రస్తుత రోజుల్లో చాలామంది పంచదార వాడకం తగ్గించేస్తున్నారు. మధుమేహానికి భయపడటంతోపాటు పంచదార తింటే అనేక అనారోగ్యాలు కలుగుతాయనే భయంతో సాధ్యమైనంతవరకు పంచదారకు, పంచదారతో చేసిన తీపి పదార్థాలకు దూరంగా ఉంటున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా బెల్లం వాడుతున్నారు. బెల్లం కూడా తెల్లగా ఉంటోంది. అలా కాకుండా రంగులేని బెల్లం వాడాలని నిపుణులు సూచిస్తున్నారు. పంచదారకన్నా బెల్లంలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది. బెల్లం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది... బెల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది... బెల్లం జీర్ణక్రియను మెరుగుపరిచి మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. రక్తహీనతను నివారిస్తుంది... బెల్లంలో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనతను నివారిస్తుంది. ఎముకలు బలపడతాయి... బెల్లంలో కాల్షియం ఉండటం వల్ల ఎముకలు బలపడతాయి. శక్తిని ఇస్తుంది... బెల్లంలో ఐరన్, కాల్షియం, జింక్ వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని ఇస్తాయి. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది... బెల్లంలో డిటాక్సిఫైయింగ్ గుణాలు ఉన్నాయి. దీన్ని



తినడం వల్ల కాలేయం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మోడీకి ట్రంప్ తాజా ఆఫర్..! సై అంటే మీ వాళ్ల జోలికి రాం..? పంచదార కంటే బెల్లం ఎందుకు మంచిది? సహజ తీపి... బెల్లం సహజంగా తయారయ్యే తీపి పదార్థం. దీని తయారీలో ఎలాంటి రసాయనాలు వాడరు. పోషకాలు ఎక్కువ... బెల్లంలో పంచదార కంటే ఎక్కువ పోషకాలు ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది... బెల్లం గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందువల్ల ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతుంది. జీర్ణక్రియకు మేలు చేస్తుంది... బెల్లం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.




# అనుష్క ఒక్క పోస్ట్.. అటెన్షన్ వచ్చేసింది..!

ఘాటి సినిమా పూర్తి చేసిన అనుష్క ఆ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొనట్లేదన్న డిజప్పాయింట్ ఫ్యాన్స్ లో ఉంది. అనుష్క బయటకు రాకపోవడానికి ఒకటి కాదు చాలా రీజన్స్ ఉన్నాయని తెలుస్తుంది. ముఖ్యంగా సినిమా ప్రమోషన్స్ కోసం వస్తే అసలేమాత్రం సంబంధం లేని విషయాల గురించి ఆమెను ఇబ్బంది పెడుతున్నారు. అంతేకాదు సినిమాల గ్యాప్ కి రీజన్, ఆమె లుక్స్ పై కామెంట్ ఇలా ప్రతి ఒక్కటి అనుష్క కు చాలా డిస్ కంఫర్ట్ ఫీలింగ్ తెప్పిస్తాయని తెలుస్తుంది. అందుకే అనుష్క సినిమా కోసం ఎంత కష్టమైన పడతా ఎన్ని రోజులైనా షూటింగ్ చేస్తా కానీ ప్రమోషన్స్ మాత్రం నా వల్ల కాదనేస్తుంది. ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని.. క్రిష్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఘాటి సినిమా సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని అందరు అనుకుంటున్న ఇలాంటి టైం లో అనుష్క తన సోషల్ మీడియా ద్వారా ఒక స్పెషల్ వీడియో పోస్ట్ చేసింది. ఏ.ఐ తో చేసిన ఒక వీడియో అనుష్క దాకా వెళ్లింది. ఘాటి వస్తుంది అందరు అలర్ట్ అవ్వండంటూ అనుష్క ఫ్యాన్స్ దాన్ని రూపొందించారు. ఐతే దాన్ని అనుష్క తనని మళ్లీ నవ్వేలా చేస్తున్నారంటూ సోషల్ మీడియాలో ఆ వీడియో పోస్ట్ చేసింది. సో ఘాటి కోసం అనుష్క అలా ఒక పోస్ట్ పెట్టింది. ఐతే అనుష్క ఘాటి ప్రమోషన్స్ లో భాగంగా రానాతో ఒక ఆడియో చాట్ చేసింది. రానాతో సినిమాకు సంబంధించిన



విషయాలు పంచుకుంది. ఐతే వీడియో రూపంలో కాదు అది కేవలం ఆడియో ద్వారానే. ప్రస్తుతం అది కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అనుష్క ంఎ వీడియో అనుష్క ఘాటి కోసం చాలా రిస్క్ తీసుకుని మరీ నటించిందని క్రిష్ చెబుతున్నారు. ఈ సినిమాలో విక్రం ప్రభు కూడా నటించాడు. ఇంతకీ ఘాటి కోసం అనుష్క షేర్ చేసిన ంఎ వీడియో ఏంటో తెలుసా.. ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఆ వీడియో చూసేయండి.

# నవ్వుల పండుగకు సిద్ధమైన 'మిత్ర మండలి'




టాలీవుడ్ ప్రేక్షకులు ఎప్పటికప్పుడు కొత్త జానర్స్ ను ఎంజాయ్ చేస్తూ ముందుకు వెళ్తారు. ముఖ్యంగా ఫ్యామిలీతో కలిసి చూడగలిగే కామెడీ ఎంటర్టైనర్లు ఎప్పటికీ స్పెషల్ ఆకర్షణగానే ఉంటాయి. అచ్చం అలాంటి నవ్వుల పండుగను ఈసారి దీపావళి కానుకగా అందించేందుకు సిద్ధమవుతోంది 'మిత్ర మండలి' సినిమా. ఇప్పటికే టీజర్, పాటలు ఈ సినిమాపై బజ్ క్రియేట్ చేశాయి. ముఖ్యంగా రెండు చార్ట్‌బస్టర్ సాంగ్స్ యూత్ ని బాగా ఆకట్టుకున్నాయి. తాజాగా విడుదల తేదీని ప్రకటించిన వీడియో, పోస్టర్ కూడా సోషల్ మీడియాలో హవా చేస్తోంది. బాణసంచా వాతావరణంలో ఫ్రెండ్స్ గ్యాంగ్ ఎనర్జీని చూపిస్తూ వచ్చిన విజువల్స్, ప్రకటన వీడియో సినిమాపై అంచనాలు మరింత పెంచేశాయి. ఇక అసలు విషయానికి వస్తే అక్టోబర్ 16న దీపావళి పండుగ కానుకగా ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాను భారీ ఎత్తున విడుదల చేయనున్నట్లు చిత్రబృందం క్లారిటీ ఇచ్చింది. దీపావళి అంటేనే పండుగ, ఆనందం, ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్. అలాంటి సమయంలో థియేటర్లలో నవ్వుల టపాసులు పేల్చేందుకు 'మిత్ర మండలి' సిద్ధమవుతుండటంతో ఫ్యామిలీ ఆడియన్స్ లో హైప్ రెట్టింపైంది. ఈ చిత్రంలో ప్రియదర్శి, నిహారిక ఎన్.ఎం., విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. వీరు తెరపై కలిసినపుడు కామెడీ గ్యాంగ్ వాతావరణం తరహాలో ఉంటుందని ఇప్పటికే టీజర్ ద్వారా క్లారిటీ వచ్చేసింది. యూత్ ఎనర్జీ, కామెడీ, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కలిసిన ఈ కథను డైరెక్టర్ విజయేందర్ ఎన్ కొత్తదనంతో ప్రెజెంట్ చేయబోతున్నారు. సాంకేతికంగా కూడా సినిమా స్ట్రాంగ్ టీమ్ తో తయారవుతోంది. ఆర్.ఆర్. ధృవన్ మ్యూజిక్, సిద్ధార్థ్ ఎస్.జె సినిమాటోగ్రఫీ, గాంధీ నడికుడికర్ ఆర్ట్ వర్క్, పీకే ఎడిటింగ్, శిల్పా టంగుటూరు కాస్ట్యూమ్స్ ఇలా అన్ని విభాగాల్లో పాజిటివ్ వైబ్ తో టీమ్ సిద్ధమైంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ చూసినప్పుడే టెక్నికల్ రిచ్‌నెస్ బాగా అర్థమవుతోంది. మొత్తం మీద, దీపావళి 2025ను మరింత మజాగా మార్చేందుకు 'మిత్ర మండలి' రెడీ అయింది. ఇక జనాలని ఈ సినిమా ఎంతవరకు ఎట్రాక్ట్ చేస్తుందో చూడాలి.

# కల్కి 2.. పని అవ్వాలంటే మాత్రం..?





రెబల్ స్టార్ ప్రభాస్ లీడ్ రోల్ లో కల్కి 2898 ంఆ అంటూ ఒక అద్భుతమైన సినిమా చేశాడు టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్. వైజయంతి బ్యానర్ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆ సినిమా వచ్చింది. ఐతే కల్కి పార్ట్ 2 కూడా ఉంటుందని ట్విస్ట్ ఇచ్చారు. ఐతే సినిమా రిలీజై ఏడాది అయిపోయిన సరే పార్ట్ కి సంబంధించిన అప్డేట్ రావట్లేదు. కల్కి 2 ఇదిగో అప్పుడు మొదలవుతుంది.. ఇప్పుడు మొదలవుతుంది అని చెబుతున్నారు తప్ప సెట్స్ మీదకు మాత్రం వెళ్లట్లేదు. మరోపక్క ప్రభాస్ వరుస సినిమాలతో బిజీ బిజీగా ఉంటున్నాడు. స్టార్ కాస్ట్ డేట్స్ అడ్జెస్ట్ చేయాలి.. ప్రభాస్ డేట్స్ తీసుకోవాలి... అతనితో పాటు మిగతా . వాళ్లందరినీ కలిపి కల్కి 2 చేయాలి. ఇది నాగ్ అశ్విన్ ముందున్న బిగ్ టాస్క్. కల్కి 1 సూపర్ హిట్ అయ్యింది కాబట్టి పార్ట్ 2 మీద భారీ అంచనాలు ఉన్నాయి. సో స్పీడ్ స్పీడ్ గా లాగిచ్చేస్తే పని అవ్వదు. ఐతే కల్కి 2 షూటింగ్ ఎప్పుడని నాగ్ అశ్విన్ ని అడిగితే అందరు యాక్టర్స్ బిజీగా ఉన్నారు. వాళ్లందరు వచ్చినప్పుడు మొదలు పెడతాం అంటున్నాడు. అసలైతే ఈ ఇయర్ ఎండింగ్ లో కల్కి 2 స్టార్ట్ చేసే ఆలోచన ఉందని అన్నాడు నాగ్ అశ్విన్. కానీ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కోసమే 2, 3 ఏళ్లు టైం పడుతుందని షాక్ ఇచ్చాడు. సో కల్కి 2 కోసం ఎలా లేదన్నా మరో 3 ఏళ్లు తప్పకుండా వెయిట్ చేయాల్సిందే అని నాగ్ అశ్విన్ చూచాయగా చెప్పాడు. 2026, 2027, 2028 కూడా ప్రభాస్ నాలుగు సినిమాలకే.. కల్కి 2 వచ్చే లోగా ప్రభాస్ నాలుగు సినిమాలు చేసేలా ఉన్నాడు. ప్రస్తుతం ప్రభాస్ రాజా సాబ్ రిలీజ్ కు రెడీ అవుతుంది. అది ఎలాగు 2026 జనవరి రిలీజ్ పక్కా అవుతుంది. ఇక నెక్స్ట్ ఇయర్ సెకండ్ హాఫ్ లో ఫౌజీ కూడా వదిలే ఛాన్స్ ఉంది. ఇక సందీప్ తో ప్రభాస్ చేస్తున్న స్పిరిట్ సినిమాను 6 నెలల్లో షూటింగ్ పూర్తి చేసి 2027 రిలీజ్ పక్కా అనే టాక్ వినిపిస్తుంది. వీటితో పాటు ఎన్టీఆర్ తో చేస్తున్న సినిమా పూర్తయ్యాక ప్రభాస్ తో సలార్ 2 చేసేలా ప్రశాంత్ నీల్ ప్లానింగ్ ఉందని తెలుస్తుంది. సో 2026, 2027, 2028 కూడా ప్రభాస్ ఈ నాలుగు సినిమాలకే కేటాయిస్తున్నాడు. సో కల్కి ఈలోగా సెట్స్ మీదకు వెళ్తే 2029 రిలీజ్ ఉంటుంది. నాగ్ అశ్విన్ 2, 3 ఏళ్లని చెప్పాడు కానీ అది కచ్చితంగా మరో 4 ఏళ్లు టైం పట్టినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. మరి నాగ్ అశ్విన్ కల్కి 2 విషయంలో ఏం జరుగుతుంది అన్నది చూడాలి.






# ప్రభాస్ లో రెండు సైడ్స్ ఉన్నాయి



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బాహుబలి ముందు వరకు కేవలం తెలుగు చిత్ర పరిశ్రమకే పరిమితమైన అతని క్రేజ్ బాహుబలి సినిమాల తర్వాత ప్రపంచం మొత్తానికి వ్యాపించింది. తన క్రేజ్ కు తగ్గట్టే సినిమా సినిమాకీ మరింత కష్టపడుతూ ఆ క్రేజ్ తో పాటూ తన మార్కెట్ ను కూడా పెంచుకుంటూ వస్తున్నారు ప్రభాస్. ఏడాదికి ఒక సినిమా రిలీజయ్యేలా ప్లాన్ బాహుబలి తర్వాత ప్రభాస్ వివిధ జానర్లలో నటిస్తూ, బిజీగా ఉన్నారు. సాహో, ఆదిపురుష్, సలార్, కల్కి ఇలా ప్రభాస్ చేసిన ప్రతీ సినిమా అతని మార్కెట్ ను పెంచిందే. మిగిలిన స్టార్లంతా ఒక్కో సినిమాకు రెండు మూడేళ్లు టైమ్ తీసుకుంటుంటే ప్రభాస్ మాత్రం ఏడాదికి ఒక సినిమాను రిలీజ్ చేసేలా ప్లాన్ చేసుకుని దాని కోసం ఎంతో కష్టపడుతున్నారు. కల్కితో భారీ హిట్ అందుకున్న ప్రభాస్ ప్రభాస్ నుంచి ఆఖరిగా వచ్చిన సినిమా కల్కి 2898ఏడి. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లు సాధించగా, త్వరలోనే ఆ సినిమాకు సీక్వెల్ గా కల్కి2 కూడా చేయబోతున్నారు. ఇదిలా ఉంటే రీసెంట్ గా డైరెక్టర్ నాగ్ అశ్విన్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొనగా అందులో అతనికి హీరో ప్రభాస్ కు సంబంధించిన ప్రశ్న ఎదురైంది. ప్రభాస్ ఇప్పటివరకు ఏదీ రిపీట్ చేయలేదు ప్రభాస్ లో రెండు సైడ్స్ ఉంటాయని, అందులో ఒక సైడ్ చాలా ఫ్రెండ్లీగా, క్యాజువల్ గా, లైట్ హార్టెడ్ గా ఉంటారని, కానీ ఎప్పుడైతే స్క్రీన్ ముందుకు వస్తారో అప్పుడాయన అమేజింగ్ గా అనిపిస్తారని రియల్ లైఫ్ లో ప్రభాస్ ఎలాంటి హడావిడి లేకుండా చాలా సింపుల్ గా ఉంటారని, ఇక రెండో సైడ్ గురించి చెప్పాలంటే ప్రభాస్ కు సినిమా అంటే చాలా ఇష్టమని, ఎలాంటి సినిమానైనా ఆయన ఎంజాయ్ చేస్తూ చేస్తారని, సినిమాల విషయంలో ప్రభాస్ ఇప్పటికే ప్రభాస్ చాలా లార్జర్ దేన్ లైఫ్ క్యారెక్టర్లు చేశారని, ఇప్పటికీ ఆయన ఎక్స్‌పెరిమెంట్స్ చేస్తూనే ఉన్నారని, చాలా చిన్న ఏజ్ లోనే చక్రం లాంటి సినిమా చేసిన హీరో ప్రభాస్ అని చెప్పారు నాగ్ అశ్విన్.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**